


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం

శ్రీ సత్యసాయి

శనివారం, 21 ఫిబ్రవరి 2026

పేజీలు 15


# వైసిపి వికృత రాజకీయం..

వెంకన్న చిత్రపటంతో శాసనమండలిలో దురుసు ప్రవర్తన..

**జగన్ ఆదేశాల మేరకే వైసిపి సభ్యుల బరితెగింపు..**

**హిందూ సమాజానికి వైసిపి సభ్యులు క్షమాపణ చెప్పకపోతే మూల్యం తప్పదు..**



**శాసనమండలిలో కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వైసిపి సభ్యుల తీరును తీవ్రంగా ఖండించిన జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్..**

**క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు..**

అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి

వైసిపి వికృత రాజకీయాలకు చట్టసభలను వేదికగా చేసుకోవడం సిగ్గుచేటు. పెద్దల సభ అయిన శాసనమండలిలో కాళ్ళకి చెప్పులు వేసుకుని వెంకన్న చిత్రపటంతో వైసిపి సభ్యుల దురుసు ప్రవర్తన యావత్

02

## అ"ధికారంతో " వికృత చేష్టలు

# ఇదేంటి.. 'మతి'లేటి..!

**అంతా నా ఇష్టం.... అంతా నా ఇష్టం... ఎడాపెడా ఏమి చేసినా అడిగేది ఎవర్రా నా ఇష్టం... అంటూ ఓ మండల పంచాయతీ రాజ్ ఇంజనీర్ చేస్తున్న వికృత చేష్టలు అన్ని ఇన్నీ కావు.. ఇదేంటి.... "మతి "లేటి అని సిబ్బంది ఆశ్చర్యపోయేలా చేస్తున్నాడు. ఇక్కడ పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఇంజనీర్లంతా ఉన్నత చదువులు అభ్యసించినవారే... బీటెక్, ఎంటెక్, పీహెడీ లు చేసిన వారు అందులోనూ మహిళా ఉద్యోగులు ఉన్నారు. ఇదంతా ఎక్కడో కాదు...**

**"కొలత"లు తీసే చోట "కలత" చెందేలా చేస్తున్నావ్**

**రాత్రి వేళల్లో... ఆ అధికారి మెసేజెస్ గుబులు**



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్

**బండారు శ్రావణి శ్రీ ప్రాతినిథ్యం వహిస్తున్న శింగనమల నియోజకవర్గం... ఈ అధికారి ఏదైనా తన తప్పు ఒప్పులను కప్పిపుచ్చుకోవాలనుకుంటే వాళ్లు నాకు బంధువులవుతారు వీళ్ళు నాకు బంధువులు అవుతారని వరుసలు కలుపుతూ.. కాలం వెళ్లపుచ్చుతుంటాడు.**

### రాత్రి వేళల్లో ఆ అధికారి మెసేజ్‌ల గుబులు



రాత్రి సమయాల్లో ఆ అధికారి 10:50 నిమిషాలకు కూడా మెసేజ్ చేస్తున్నాడు.. పోలవరం ప్రాజెక్టు ఇంజనీర్లు కూడా రాని మెసేజ్లు ఈ సచివాలయ ఇంజనీర్లకు వస్తున్నాయంటే రాత్రి సమయాల్లో వేల పాలలేని మెసేజ్ లు వస్తున్నాయంటే అధికారి సతాయింపులు సిబ్బందికి ఏమేరా ఉన్నాయో ఇట్టే తెలుసుకోవచ్చు... అయితే ఈ అధికారి తన సిబ్బందికి... రిక్వెస్టింగ్ రూపంలో మెసేజ్లు పర్సనల్గా పెట్టడం.. ఆ అధికారి వ్యవహార తీరుపై స్థానిక ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకొని ఆయన వ్యవహార శైలిని పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

మిగతా 3లో



“కీలక దశలో రైల్వే కొత్త జోన్ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ..”

**గుంతకల్లు డివిజన్‌లో బదిలీలు, పోస్టింగ్స్‌పై కఠిన ఆదేశాలు..**

**రైల్వేజోన్ ఏర్పాటుతో భారీగామార్పులు...**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే, కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ లలో రైల్వే పునర్వ్యవస్థీకరణ చర్యలు కీలక దశలో చేరుకున్నాయి. దక్షిణ కోస్తా రైల్వేజోన్ లో అంతర్భాగమైన గుంతకల్లు డివిజన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు నేపథ్యంలో సిబ్బంది పోస్టింగ్స్,బదిలీలపై డివిజనల్ కార్యాలయం కీలక సూచనలు జారీ చేసింది. రాయచూరు-వాడి సెక్షన్‌ను గుంతకల్లు డివిజన్ నుండి సికింద్రాబాద్ డివిజన్‌కు బదిలీ చేయాలని ప్రతిపాదించిన నేపథ్యంలో దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయంలో పని చేయడానికి సిబ్బందిలో నుండి ఆప్షన్లు కోరుతున్నట్లు తెలిపింది. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి మొదటి ప్రాధాన్యత ఇవ్వగా,

03




## ఆగని ఆసుపత్రిలో

# వసూళ్ల పర్వం..

**విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్న సిబ్బంది**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు**

**గుట్టు చప్పుడు కాకుండా ఇద్దరి సస్పెన్షన్**

**పర్యవేక్షణ పూర్తిగా గాలికి...**

**నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వసూళ్ల పర్వం యదేచ్ఛగా కొనసాగుతోంది. ఇటీవల గైనిక్ విభాగంలో ఓ అభాగ్యురాలైన కేసుకు సంబంధించి ఏకంగా మూడు వేల రూపాయలను డిమాండ్ చేసినట్లుగా తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో సదరు బాధితుడు లబోదిబోమంటూ ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో తాము అత్యంత ఉత్తములనే ఉద్దేశంతో కిందిస్థాయి ఉద్యోగులపై తమ ప్రతాపాన్ని యథేచ్ఛగా చూపే అధికార యంత్రాంగం శుక్రవారం ఇద్దరిని గుట్టు చప్పుడు కాకుండా సస్పెండ్ చేసినట్లుగా పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి.**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్

ఇందులో భాగంగా గతంలో వసూళ్ల పర్వానికి సంబంధించి మేజర్ న్యూస్క వరుస థనాలను ప్రచురించడంతో రెండు నెలల క్రితం ఇద్దరినీ విధుల నుంచి తొలగించి తిరిగి వారిని విధులలోకి చేర్చుకున్నారు. కనీస హెచ్చరికలు కూడా చేయకుండా ఆయా విభాగాలలో ఉద్యోగులు సిబ్బంది నిస్సిగ్గుగా వ్యవహరిస్తూ భారీ మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు.

### ఇందులో ఉన్నతాధికారులకు వాటా...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారుల కనుసన్నలలోనే ఈ వ్యవహారం నడుస్తోందని దీంతో వారు ఈ వ్యవహారంలో చూసీచూడనట్లుగా కేవలం వారికి తిరగబడిన వారి మీదనే చర్యలు తీసుకుంటూ చోద్యం చూస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏకంగా ఆయా విభాగాలకు తరలించేందుకు రోగులను పీల్చి పిప్పి చేస్తున్న దౌర్భాగ్యుల పట్ల కళ్ళు మూసుకుని

మిగతా 3లో

# రైల్వే ఓవర్ బ్రిడ్జిలను పూర్తి చేయండి

**అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కాలవ**

**వంతెనల పూర్తికి ఆర్ అండ్ బీ మంత్రి హామీ**



అసెంబ్లీ లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం పట్టణంలోని కణేకల్లు రోడ్డు, అనంతపురం రోడ్డులలో అర్ధాంతరంగా ఆగిపోయిన రైల్వే వంతెనలను పూర్తి చేయాలని శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించినట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. దీనికి ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వంతెనల పూర్తికి హామీ ఇచ్చినట్లు కాలవ తెలిపారు. గత తెలుగు దేశం ప్రభుత్వంలో చేపట్టిన వంతెనలు వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టించుకోక పోవడంతో అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. దీంతో రైల్వే లైను పై మాత్రం కట్టిన బాక్స్ వంతెనలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయన్నారు. ఈ రెండు వంతెనలను పూర్తి చేయాలని ఇదివరకే రైల్వే శాఖ మంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లగా, అనంతపురం వెళ్లే రహదారిపై జాతీయ రహదారి నెంబర్ 544 డీడీ గా గుర్తించడంతో వన్ టైం ఇంప్రూవ్ మెంట్ కింద చేపట్టవచ్చుని సూచించారన్నారు. ఇందుకు గాను రూ.51.75 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

మిగతా 2లో

## రైల్వే ఓవర్ బ్రిడ్జిలను పూర్తి చేయండి

▸ మొదటి పేజీ తరువాయి

ఆర్ అండ్ బీ శాఖ మంత్రి తన పలుకుబడితో ఈ పనులను జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ ద్వారా పూర్తి చేయించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అంతే కాకుండా రాష్ట్రంలో అసంపూర్తిగా మిగిలిన పోయిన వంతెనలకు ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. చాలా చోట్ల 70 నుండి 90 శాతం పనులు జరిగి, అర్ధాంతరంగా ఆగిపోయాయన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకుని ఆగిపోయిన వంతెనల పనులు పూర్తి చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలవ తెలిపారు.

## ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన నాయిని బ్రాహ్మణ సాధికారిక సమితి



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వైసీపల్లి దగ్గర ఉన్న శ్రీ కొగరబండ తిమ్మప్ప స్వామి ఆలయానికి రోడ్డును, అడిగిన వెంటనే నెలరోజుల్లో మంజూరు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, దేవినేని ధర్మతేజ, అవినాష్ లకు పనులను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నటువంటి వీరికి నాయిని బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, సమితి ఆధ్వర్యంలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంబదూరు టిడిపి సీనియర్ నాయకులు, నూతిమడుగు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత వ్యయంతో భక్తులకు చలువ పందిళ్లు ఏర్పాటు

### దాతృత్వం చాటుకుంటున్న దాత సంజీవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గవి మఠం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం స్వయంగా చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. దాత ఎరుకుల సంజీవ రాయుడు. శుక్రవారం చలువ పందిళ్ళ ఏర్పాట్లను గవి మఠం సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ పరిశీలించి దాతను అభినందించారు. ఈ సందర్భంగా సంజీవ రాయుడు మాట్లాడుతూ రథోత్సవం సందర్భంగా భక్తులకు ఉచితంగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేసవి ఎండలు దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తన వంతు సాయంగా చలువ పందిళ్లు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల అనంతరం రెండు నెలల పాటు చలువ పందిళ్లు యథాతథంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ దాత ఎరుకుల సంజీవ రాయుడు, ఆయన కుమారుడు అనిల్ కుమార్ ను అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి, మధు, వెంకటేశులు, కరిబసి, రఘు, గణేష్, అర్చకులు విరుపాక్షి పాల్గొన్నారు.

## మామిడి మొక్కల పెంపకంపై అవగాహన



కుందుర్పి(మేజర్ న్యూస్) మండల పరిధిలోని గురువేపల్లి గ్రామంలో శుక్రవారం మామిడి మొక్కలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు . మండలంలో అనేక పంటలపై రైతులకు సౌకర్యాలు కల్పిస్తున్న కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సేవ్ ట్రీస్ వారి సహకారంతో మామిడి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కుసుమగిరి రైతుఉత్పత్తి దారుల సంఘం సీఈఓ నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సేవ్ ట్రీస్ ప్రోగామ్ మేనేజర్ అనురాగ్ మరియు టెక్నికల్ అధికారి రాహుల్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు మామిడి మొక్కలుపై తీసుకువలిసిన జాగ్రత్తలు తెలియజేశారు. అంతరం వందమంది రైతులకు కట్టర్లు ఉచితంగా పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో ఫీల్డ్ అసిస్టెంట్ లు నాగభూషణం,మనోహర్, హనుమప్ప, రాజశేఖర్, అశోక్, నాగరాజు, గౌతమ్, జావీద్ అనేకమంది రైతులు పాలుగొన్నారు.

## వామ్మో.. చైన్ స్నాచర్లు!!!

**అనంతపురంలో మహిళలే టార్గెట్**

**పట్టపగలే గొలుసు దొంగతనాలు!!**

**వణుకుతున్న అనంతపురం అతివలు**

**నగరమంతా చైన్ స్నాచింగ్ భయం!!**

**నియంత్రణలో కనిపించని పోలీస్ మార్క్**

**బంగారం కోసం, ప్రాణాలు, తీయడానికి కూడా కూడా, వెనుకాడని కరుడు కట్టిన దొంగలు!!**

**బంగారం ధర పెరిగిందా..**

**చైన్ స్నాచర్ల దారుణలు,, పెరిగిపోయాయా??**

**అనంతపురం నగరంలో చైన్ స్నాచర్ల వీరంగం మహిళలకు భద్రత ఎక్కడ?**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరం చైన్ స్నాచర్లకు అడ్డాగా మారుతోంది. పట్టపగలే, జనసంచారం ఉన్న ప్రాంతాల్లోనే మహిళల మెడలోని బంగారు గొలుసులను లాక్కెళ్లడం, ప్రతిఘటిస్తే దాడులకు దిగడం సాధారణమైపోయింది. నగరంలో మహిళలు ఒంటరిగా బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. తాజాగా బుక్కరాయసముద్రానికి చెందిన శ్రీదేవి అనే మహిళపై చైన్ స్నాచర్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. హోటల్‌లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె మెడలోని నాలుగున్నర తులాల బంగారు చైన్ లాగేందుకు ప్రయత్నించిన దుండగులు, ఆమె ప్రతిఘటించడంతో తలపై దాడి చేశారు. ఈ ఘటనలో తెగిపడిన రెండున్నర తులాల చైన్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ప్రస్తుతం శ్రీదేవి ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతోంది.
ఇదే రోజు నగరంలో మరో రెండు చోట్ల చైన్ స్నాచింగ్ ఘటనలు జరగడం కలకలం రేపింది. నవోదయ కాలనీలో వెళ్తున్న ఓ టీచర్ మెడలోని గొలుసు దోచుకోగా, వేణుగోపాల్ నగర్‌లో మరో మహిళ నుంచి పుస్తెలు లాక్కెళ్లారు. బస్టాండ్‌లు, ప్రధాన రహదారులు, కాలనీలు అన్న తేడా లేకుండా చైన్ స్నాచర్లు రెచ్చిపోతున్నారు. గతంలో నిర్జన ప్రాంతాలు, రాత్రి వేళల్లో జరిగే గొలుసు దొంగతనాలు ఇప్పుడు పట్టపగలే, అదీ జనసంచారం ఉన్న చోట్ల జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. పొలాల్లో పనిచేసే మహిళల మెడలోని చైన్లను కూడా దుండగులు లాక్కెళ్లడం పరిస్థితి తీవ్రతను చూపిస్తోంది. బంగారం ధరలు ఆకాశాన్నంటుతుండటమే చైన్ స్నాచింగ్‌లకు ప్రధాన కారణంగా మారుతోంది. ప్రస్తుతం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1.42 లక్షల నుంచి రూ. 1.50,లక్షల వరకు ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.60. లక్షలు దాటుతోంది. నాలుగు తులాల బంగారం చైన్ అంటే రూ. 6 లక్షల వరకూ విలువ ఉండటంతో, 'ఒక్కసారి లాగితే 6,నెలల పాటు జల్సా' అన్న ఆలోచనతో దొంగలు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. చైన్ స్నాచింగ్ ఘటనలు పెరుగుతున్నా, వాటి దర్యాప్తులో మాత్రం పురోగతి కనిపించడం లేదు. నగరమంతా సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ నిందితుల జాడ పట్టడంలో పోలీసులు విఫలమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని పోలీస్ స్టేషన్లలో ఈ కేసులపై సరైన దృష్టి పెట్టడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళల భద్రతపై ప్రశ్నార్థకంగా మారిన ఈ పరిస్థితుల్లో, చైన్ స్నాచర్లపై ప్రత్యేక నిఘా, కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే అనంతపురం నగరం మహిళలకు అసురక్షితంగా మారే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## ప్రతి రైతు ఏపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేయించుకోండి : ఏఓ అన్వేష్ కుమార్



పుట్లూరు,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని రైతులందరు పట్టాదారు పాసుపుస్తకం కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా ఏపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ ద్వారా ప్రతి రైతు 11 అంకెల ఒక విశిష్ట సంఖ్య ని పొందాలని అన్నారు.ఈ నెంబర్ ఉన్నవారికి మాత్రమే పియం కిసాన్ ,అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని తెలియజేశారు. ఎరువుల కొనుగోలు తదితర ప్రతి ప్రభుత్వ సేవలను పొందటానికి ఈ రిజిస్ట్రేషన్ తప్పనిసరని తెలిపారు.ఇప్పటి వరకు 9224 మంది రైతులు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకున్నారని అంకా 2315 మంది రైతులు పూర్తి చేసుకోవాల్సి ఉందని తెలిపారు.జాబితా మీ గ్రామ రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బంది వద్ద వుంటుందని ఆయన మండల రైతులకు సూచించారు.ఈనెల 28లోపు ఏపిఎఫ్ఆర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.

## గర్భవతులకు వైద్య పరీక్షలు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం నేమకల్లు గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా శ్రీలక్ష్మి చల్లా శుక్రవారం సందర్శించారు. అలాగే 104 వైద్య శిబిరాన్ని పరిశీలించి గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమానికి సిహెచ్ఓఎన్ ఈశ్వరయ్య, పిహెచ్ఎన్ చిలకమ్మ, సూపర్వైజర్ రుక్మిణి, ఆరోగ్య కార్యకర్తలు చెన్నమ్మ, నేగేంద్ర ఆశ లు పాల్గొన్నారు.

## కలుషితం అవుతున్న త్రాగునీరు...



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధిలో గల కంచి సముద్రం పంచాయతీ మద్దిపి గ్రామంలో వారం రోజుల నుండి త్రాగునీరు కలుషితమై మట్టి మట్టి వస్తోందని గ్రామస్తులు వాపోతున్నారు, కనీసం కడుక్కోవడానికి వీలు లేకుండా బురద నీరు, మట్టి మట్టి నీరు రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని గ్రామస్తులు వాపోయారు, గత కొద్దిరోజుల ముందు బోర్ వేయడం జరిగింది, ఆ బోరు బిగించి నీటిని ట్యాంక్ లోనికి వదిలితే ఈ సమస్య పరిష్కార మవుతుందని ప్రజలు వాపోతున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తొందరగా సమస్య పరిష్కరించాలని గ్రామస్తుల కోరుతున్నారు, ఇలాంటి నీరు వాడితే ప్రజలు రోగాల బారిన పడే అవకాశం వుంది.

## విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతి రైతు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

### మండల వ్యవసాయ శాఖ అధికారిని వాసుకి రాణి



శెట్టూరు, మేజర్ న్యూస్ : రైతు విశిష్ట సంఖ్య ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని వాసుకి రాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల యందు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతు విశిష్ట సంఖ్య అనేది భూమి కలిగి ఉన్న ప్రతి రైతుకు తప్పనిసరి అని అన్నారు ఇప్పటికే క్షేత్రస్థాయిలో అధికారులు గ్రామాలకు వెళ్లి పర్యవేక్షిస్తున్నారని రైతులు ఓటీపీల ద్వారా రిజిస్ట్రేషన్ కు ఎస్ఎంఎస్ ఆధారిత స్వీయ రిజిస్ట్రేషన్ లింక్ను ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇప్పటికే గ్రామాలలో విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకొని రైతుల జాబితాలను ఆయా గ్రామ సచివాలయాల యందు ప్రదర్శించడం జరిగిందని నమోదు చేసుకొని వారు వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రైతు యాప్ ను కూడా రైతులందరికి అందుబాటులోకి తెస్తుందని వ్యవసాయ అనుబంధ రంగాల సేవలు మరింత సులభతరం చేసేందుకు పండించిన పంటలకు ముందస్తు సమాచారం మార్కెట్ వివరాలు వాతావరణ వివరాలు ప్రభుత్వ పథకాల వివరాలు పొందుపరచడం జరుగుతుందని తప్పనిసరిగా రైతు యాప్ ను కూడా డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు అందువలన రైతులందరూ తప్పనిసరిగా సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా వ్యవసాయ సమాచారం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## వైసిపి వికృత రాజకీయం..

▸ మొదటి పేజీ తరువాయి

హిందూ సమాజాన్ని, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసిందని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసి వరుణ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే వైసిపి సభ్యులు ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. హిందూ సమాజానికి వైసీపీ సభ్యులు క్షమాపణ చెప్పకపోతే తప్పదని టీసి వరుణ్ హెచ్చరించారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయిలో ఇలాంటి దుశ్చర్యలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు వరుణ్ పిలుపునిచ్చారు.

# కీలక దశలో రైల్వే కొత్త జోన్ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ..

⏩ మొదటి పేజీ తరువాయి

గుంతకల్లు డివిజన్ లో పనిచేస్తున్న సిబ్బందికి మూడో ప్రాధాన్యత కేటగిరీలోకి వస్తారని రైల్వే బోర్డు వెల్లడించింది. ఇదిలావుండగా గుంతకల్లు డివిజన్ సిబ్బంది గణనీయమైన సంఖ్యలో దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాల యంలో పనిచేసేందుకు ఆప్షన్ ఇస్తున్నట్లు అధికార వర్గాల సమాచారం. అదేవిధంగా యాజమాన్యం కొన్ని కీలక అంశాలు గమనించబడినట్లు తెలిపింది. బ్రాంచ్ అధికారులు, ప్రస్తుతం ఉన్న సిబ్బంది కొరతను పరిగణన లోకి తీసుకోకుండా, కొందరిని దక్షిణ మధ్య రైల్వే లోని ఇతర డివిజన్లకు బదిలీకి సిఫారసు చేస్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొంది. అలాగే దక్షిణ కోస్తా రైల్వే అధికారికంగా అమల్లోకి వచ్చిన తర్వాత, దక్షిణ మధ్య రైల్వే జోన్ లోనే కొనసాగవచ్చనే భావనతో కొందరిని గుంతకల్లు–నల్వార్ సెక్షన్‌కు పోస్టింగ్/బదిలీ చేస్తున్నట్లు వెల్లడించింది. స్పష్టమైన మార్గదర్శకాలు లేని పరిస్థితిలో, అనియంత్రిత బదిలీల వల్ల సిబ్బంది కొరత తలెత్తే అవకాశమున్నందున ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. బ్రాంచ్ అధికారుల పరిపాలనా నియంత్రణలో ఉన్న సిబ్బందికి సంబంధించి ఏ పదోన్నతి, పోస్టింగ్, బదిలీ చేపట్టాలన్నా ముందుగా డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) అనుమతి తప్పనిసరిగా పొందాలి. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయంలో పనిచేసేందుకు ఆప్షన్ ఇవ్వడానికి 'నో అబ్జెక్షన్ సర్టిఫికేట్' (ఎన్ ఓ సి)జారీ చేయడానికీ ముందస్తు అనుమతి అవసరం. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని ఇంటర్–డివిజనల్ బదిలీ సిఫారసు చేసే సమయంలో అత్యంత జాగ్రత్త వహించాలని సూచించింది. ఈ మార్పుల సమయంలో డివిజనల్ పనితీరు, భద్రతపై ప్రతికూల ప్రభావం పడకుండా అన్ని బ్రాంచ్ అధికారులు కచ్చితంగా ఈఆదేశాలను అమలు చేయాలని యాజమాన్యం స్పష్టం చేసింది.

# ఇదేంటి... "మతి"లేటి..!

⏩ మొదటి పేజీ తరువాయి

**కొలతల పేరుతో సిబ్బందిని కలత చెందేలా చేస్తుంటాడు :** మండల పరిధిలోని సిసి రోడ్లకు, కాలువలకు సంబంధించి కొలతలను ఈయన ఆధ్వర్యంలో సంబంధిత సచివాలయ పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా కొలతలు చేపట్టాలి. అయితే ఈయన రుబాబుతో నేను చెప్పినట్లుగానే కొలతలు తీయాలి.. అంటూ రాజకీయ నాయకులు ముందు సిబ్బందిపై చిందులేస్తాడు... సిబ్బంది కలత చెంది.. రాబోవు రోజుల్లో ఆడిట్ జరిగితే ఈ పనులకు సంబం ధించిన ఇబ్బందులను మేమే ఎదుర్కోవాల్సి వస్తుందని గుబులు మొదలైంది.

**అధికారంతో ప్రకృతిలో వికృతి చేష్టలు :** ఇతను మండల స్థాయి అధికారి... సిబ్బందికి ఎంతో ఆదర్శంగా నిలవాలి.. వారి తప్పు ఒప్పులను మందలిస్తూ..సరిచేస్తూ ముందుకు సాగాల్సిన ఈ అధికారి... వికృత చేష్టలతో.... మీరు ముందు బండిలో కూర్చుని నడపండి నేను వెనక కూర్చుంటా... ఇలా ప్రకృతి గాలి అంటే నాకు భలే ఇష్టం అంటూ సిబ్బందిని... అభాసుపాలు చేయడంలో ఈయనకు మించిన ఘనుడే లేడట... ఇక పురుష ఉద్యోగుల విషయానికొస్తే... ఆదివారం సెలవు దినం అయినప్పటికీ... ఈ అధికారి ఫోన్ చేయంగనే తన ఇంటి దగ్గర హాజరు కావాల్సిందే... లేకపోతే బండ బూతులతో విరుచుకుపడతాడు. రెండవ శనివారం, ఆదివారం వీరికి హాలిడే ఉండదు. కచ్చితంగా రావాల్సిందే...

వచ్చి తీరాల్సిందే అంటూ... మళ్లీ తిరిగిసాయంత్రం 6 నుంచి 7:30 దాకా వాట్సప్ వీడియో కాల్ లో అందుబాటులో ఉండాలి. లేకపోతే వారి కర్మ..

## గోరంట్ల బుచ్చయ్య చౌదరిని కలిసిన ఎమ్మెల్యే శ్రావణిశ్రీ



పుట్లూరు,మేజర్ న్యూస్ : రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ని వారి స్వగృహం నందు మంత్రి సవితమ్మ,ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు,పులివర్తి నానితో కలసి మర్యాద పూర్వకంగా కలిసినట్లు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలియజేశారు.వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నట్లు తెలియజేశారు.బుచ్చయ్య చౌదరి తో పలు కీలక అంశాలపై చర్చించామని ఆమె తెలియజేశారు.

## వైయస్ జగన్ కలిసిన పద్మావతి,సాంబశివారెడ్డి



పుట్లూరు,మేజర్ న్యూస్ : వైసిపి పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కుటుంబ సభ్యులు జొన్నలగడ్డ నిర్మలాదేవి,ఆలూరు ఎర్రిస్వామి రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.

# ఆగని ఆసుపత్రిలో వసూళ్ల పర్వం...

⏩ మొదటి పేజీ తరువాయి

వ్యవహరిస్తున్న తీరుతో ఈ వ్యవహారం ఏమాత్రం తగ్గడం లేదు. మృతి చెందిన వారి మీద కూడా డబ్బులు వసూలు చేస్తున్న దౌర్భాగ్యం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతోంది. వీరికి వత్తాసు పలుకుతున్న మరింత దౌర్భాగ్యులు ఉన్నతాధికారులుగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారం అత్యంత జుగుప్సాకరంగా మారింది. పేదల పట్ల కనికరం లేని దౌర్భాగ్యులు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

### గుట్టుచప్పుడు కాకుండా ఇద్దరు సస్పెన్షన్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శుక్రవారం ఇద్దరు మహిళ సిబ్బందిని సస్పెండ్ చేశారు. గైనిక్ విభాగంలో ఏకంగా మూడు వేల రూపాయలను వారు డిమాండ్ చేశారని ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఉన్నతాధికారుల డొంక కదులుతుందని ముందస్తు చర్యలలో భాగంగా గత రెండు మూడు రోజుల నుంచి తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వారిని సస్పెండ్ చేశారు. ఈ వ్యవహారం గుర్తుచేప్పుడు కాకుండా ఉండేందుకు అత్యంత జాగ్రత్తలు పాటించి ఓ అధికారిని కీలకంగా వ్యవహరించినట్లుగా సమాచారం ఉంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని దౌర్భాగ్యమైన పరిస్థితికి నిదర్శనం పడుతున్న ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని తీవ్రమైన డిమాండ్ వెల్లువెత్తుతుంది.

## రోడ్డు ప్రమాదంలో ట్రైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు మృతి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో ట్రైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు మృతి చెందిన ఘటన మండలంలోని తట్రకల్లు వద్ద శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణానికి చెందిన ట్రైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు, వైకాపా నాయకుడు జంగ్లీ నగేష్ (47) తన భార్య రేణుకతో కలిసి డోన్ లో జరిగే బంధువుల వివాహానికి కారులో వెళ్తుండగా తట్రకల్లు వద్ద ప్రమాదం జరిగింది. టైరు పగిలిపోవడంతో వేగంగా వెళుతున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో ట్రైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగ్లీ నగేష్ (47) అక్కడికక్కడే మృతి చెందగా భార్య రేణుకకు తీవ్రంగా గాయాలయ్యాయి. ప్రమాద ఘటన తెలుసుకున్న పోలీసులు, మృతుని బంధువులు ప్రమాద బాధితులను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ట్రైలర్ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. గాయాలైన మృతుని భార్య రేణుకకు డాక్టర్లు వైద్య చికిత్స చేశారు. డాక్టర్లు శవ పరీక్షలు జరిపి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఉరవకొండ వైకాపా సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి వైకాపా నాయకులతో కలిసి మృతిని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డ్వాక్రా మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

### 50శాతం సబ్సిడీతో 30కుట్టు మిషన్లు పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో వారికి ఉచిత టైలరింగ్ శిక్షణ ఇస్తున్నట్లు ఇన్ఫినిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ ( ఐ సి ఎఫ్) సంస్థ చైర్మన్ ఎస్ విజయ్ కుమార్, డైరెక్టర్ వన్నూరు స్వామి తెలిపారు. శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30మంది మహిళలకు సబ్సిడీ కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. తెదేపా నాయకులు ఎర్రగుంట్ల వెంకటేశులు, సుధాకర్, ఓబులేసు మాట్లాడుతూ 50శాతం సబ్సిడీతో అందించే కుట్టు మిషన్లను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ అందించడం అభినందనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ పై మర్రి స్వామి, చంద్రశేఖర్, యానిమేటర్ వడ్డే పద్మావతి, ఫీల్డ్ అసిస్టెంట్ రామకృష్ణ మహిళలు పాల్గొన్నారు.

## సోలార్' సమస్యల పరిష్కారం కోసం 1912

### ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని సోలార్ విద్యుత్ వినియోగదారులు సమస్యల పరిష్కారం కోసం టోల్–ఫ్రీ నంబరు: 1912ను సంప్రదిం చవచ్చని ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం వినియోగదారులు కాల్ సెంటర్ కి కాల్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాల్ సెంటర్లో సోలార్ సంబంధిత ఫిర్యాదులను కూడా నమోదు చేసే సౌకర్యాన్ని నూతనంగా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వినియోగదారులు ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్ఎస్) ద్వారా ఫోన్ మొబైల్ స్క్రీన్ పై 5 అంకెను నొక్కి సోలార్ విద్యుత్ పిర్యాదులను నమోదు చేయవచ్చని తెలిపారు.

## ఎపిఎఫ్ ఆర్‌ని రైతులు నమోదు చేసుకోవాలి



పుట్లూరు,మేజర్ న్యూస్ : మండలంలోని రైతులు ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రేజిస్టర్ (ఎపిఎఫ్ ఆర్) ను 2450 మంది రైతులు నమోదు చేసుకోలేదని మండల వ్యవసాయా ధికారి చిన్న వీరాస్వామి తెలిపారు. ఎపిఎఫ్ ఆర్ ను రైతులు నమోదు చేసుకోకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు అందుబాటులోకి రావన్నారు. రైతులు తమకు సమీపంలోని రైతు సేవ కేంద్రాలను సంప్రదించి అవసరమైన వివరాలతో ఎపిఎఫ్ ఆర్ ప్రక్రియను ఈ నెల 28వ తేదీ లోపు పూర్తి చేసుకోవలసిందిగా కోరారు.గడువు తేదీ తరువాత ఎపిఎఫ్ ఆర్ నమోదు పూర్తి చేయని రైతులకు పథకాల ప్రయోజనాలు ఆలస్యమయ్యే అవకాశం ఉన్నదన్నారు. అందువల్ల రైతులు ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత రైతుసేవ కేంద్రాన్ని సంప్రదించి ఎపిఎఫ్ ఆర్ నమోదు చేసుకోవాలన్నారు.

## స్వర్ణాంధ్ర కోసం స్వచ్ఛ్ ఆంధ్ర జైత్రయాత్ర మున్సిపాలిటీ కదిలింది : కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరవుల మేరకు రాష్ట్రంలోని ప్రతి పురపాలక సంఘం పరిధిలో ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించవలసిందిగా ఆదేశించిది. అందులో భాగంగానే శనివారం ఉదయం 8:30 గంటలకు పట్టణం లో స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమము ఓల్డ్ మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించబడును. కావున చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఇతర శాఖ అధికారులు సిబ్బంది స్వయం సహాయక సంఘాలు పుర ప్రముఖులు స్వచ్ఛంద సంస్థలు వ్యాపారస్తులు పాల్గొని కార్యక్రమంలో జయప్రదం చేయవలెనని మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ప్రకటన చేశారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ బిసీ కాలనీలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య భద్రత్త గురించి అలాగే డ్రై డే ఫ్రైడే పైన అవగాహనపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఇంటిలోని నీటిని వారానికి ఒకసారి పారాబోసి డ్రమ్ములు శు భ్రపరచుకొని ఒక గంట సేపు ఆర బెట్టుకొని నీళ్లు పెట్టుకోవాలని అలాగే కూలర్స్ పాత టైర్స్ కొబ్బరి బొండాం పూల కుండీలు లోని నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని అలాగే వేసవి కాలం మొదలైంది ఎండలు ఎక్కువగా ఉంటున్నందు వలన వడదెబ్బ నివారణ కోసం ఉదయం పాడిగంటలు లోపు పనులు ముగించుకొని విశ్రాంతి తీసుకోవాలని ఓఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ నాగమని, ఆరోగ్య కార్యకర్తలు జానకి, శారద, గోవర్ధన్, ఆశ కార్యకర్తలు ఈరమ్మ, లక్ష్మి, హరిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## అనంత మెడికల్ కళాశాల ఉద్యోగుల నియామకాల్లో అక్రమాలు..

**తక్షణమే కౌన్సిలింగ్ నిలిపివేయాలి..**

**రోస్టర్ సరి చేయని క్రమంలో ఆందోళనలో తీవ్రతరం..**

**ఏఐఎస్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ నియామకాలలో కొందరు అధికారులు తీవ్రమైన అవినీతి చేస్తూ అక్రమాలకు పాల్పడుతు న్నారని ఏఐఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కౌన్సిలింగ్ తక్షణమే నిలిపివేయా లని.. ఆర్ ఓ ఆర్ రోస్టర్ సరిచేయాలన్నారు. పాత ఉద్యోగుల ఆర్ఓఆర్ సరిచేయకుండానే నియామకాలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. లోకల్ జోన్ నియమాలకు విరుద్ధంగా ఎలా నియమకాలు చేపడతారని అక్రమ ఉద్యోగులపై చర్యలు శూన్యం అన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని పారదర్శక నియామక ప్రక్రియ కొనసాగించాలని.. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పాపిరెడ్డిపల్లి పృథ్వి హెచ్చరించారు.

## కెనరా బ్యాంక్ సౌజన్యంతో చియ్యేడు గ్రామానికి ట్రాక్టర్ వితరణ




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామంలో చెత్త సేకరణకు కెనరా బ్యాంక్ సౌజన్యంతో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ కింద ఉచితంగా ట్రాక్టర్ ను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కెనరా బ్యాంకు జనరల్ మేనేజర్ మితనయ్య, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనివాసులు హాజరై గ్రామ సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శి కి అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ.. గ్రామంలో ఇంటింటి సేకరణతో.. గ్రామంలో పరిశుభ్రంగా ఉండాలని, గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ.. కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ఉచితంగా ట్రాక్టర్లు అందజేసినట్లు తెలిపారు. ట్రాక్టర్ ను పంచాయతీ అవసరాలకు ఉపయోగించుకోవాలని తెలిపారు. రైతులు, గ్రామ ప్రజలు కెనరా బ్యాంక్ అందిస్తున్న పొదుపు రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్ తదితర సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. గ్రామానికి సామాజిక బాధ్యతగా కెనరా బ్యాంక్ అధికారులు ఉచితంగా ట్రాక్టర్ అందజేయడం ఆదర్శప్రాయమని గ్రామ సర్పంచ్, కార్యదర్శి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వినాశకాలే విపరీత బుద్ధి..

**వెంకన్న చిత్రపటంతో వైకాపా చెలగాటం...**

**తీవ్రంగా ఖండించిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా ఉంది రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యవహారం. పోయేకాలం దగ్గర పడినప్పుడే ఇలాంటి దుశ్చర్యలకు తెగబడాలన్న ఆలోచనలు కలుగుతాయని చరిత్ర చెబుతోంది. రాష్ట్ర శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీనివాసుడి చిత్రపటాన్ని కాళ్లకు చెప్పులు వేసుకుని ప్లకార్డులుగా ప్రదర్శించటాన్ని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. వెంకన్న చిత్రపటంతో చలగాటమాడిన వైసిపి సభ్యులందరూ తక్షణమే, హిందువులు, వెంకటేశ్వర స్వామి భక్తులందరికీ క్షమాపణ చెప్పాలని పత్తి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

# బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

**గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్**

**భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం ఉరవకొండ గవి మఠం బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం గవి మఠం సహాయ కమిషనర్ కార్యాలయంలో మఠం ఏసి మల్లికార్జున ప్రసాద్, తహసిల్దార్ భోగన్న గౌడ్, ఎస్సై జనార్ధన్ నాయుడుతో పాటు ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా గవి మఠం పరిసరాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. భక్తుల తాగునీటి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని సూచించారు. రథోత్సవం రోజున విద్యుత్తు, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. బ్రహ్మ రథోత్సవం సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గవి మఠం ప్రాంగణం నుంచి ఎదురు బసవన్న గుడి వరకు దారి పొడవునా గుంతలు పూడ్చి రహదారిని చదును చేయించాలన్నారు. మహిళలకు ప్రత్యేకంగా తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అంతకుముందు మఠం



పీఠాధిపతులు శ్రీ చెన్న బసవ రాజేంద్ర స్వాములను కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఉత్తరాధికారి డాక్టర్ బసవ రాజేంద్ర స్వామితో కలిసి గవి మఠం పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ, అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య, ఆర్డబ్ల్యూఎస్ సైట్ ఇంజనీర్ ద్రాక్షాయిని, గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెంట్ ఎర్రి వేషాలు...

**ఇతరుల ఆస్తి రాసి ఇవ్వాలని సచివాలయం అడ్మిన్‌పై ఒత్తిడి...**

**ట్రాప్ చేసి.. అబాండాలు మోపి.. మానసిక వేదనకు గురిచేసి.. చివరికి పిడుగులు గుద్ది.. ఉన్నతాధికారులకు ఫిర్యాదు**

**లేడీ లీడర్ అండ్‌తో సాఫ్ట్వేర్ ఇంజనీర్ వికృత చేష్టలు..**

**అనంతపురం కార్పోరేషన్ మేజర్ న్యూస్ :** ఏజెంట్ ఎర్రి స్వామి ఎర్రి వేషాలు హద్దులు దాటాయి. ట్రాప్ చేసి.. అబాండాలు మోపి.. మానసిక వేదనకు గురిచేసి.. చివరికి పిడుగులు గుద్దులు గుద్ది.. ఉన్నతాధికారులకు ఫిర్యాదు సైతం చేసిన ఓ అత్యాశపరుడి వ్యవహారం ఇది. అసలు విషయానికొస్తే.. ఇతరుల ఆస్తిని తాను చెప్పిన వారి పేరిట బదలాయింపు చేయాలని పన్నాగం పన్నిన ఈ ఏజెంట్ ఎర్రి స్వామి దాదాపు నాలుగు నెలల నుంచి ఆ ఏరియా సచివాలయం అడ్మిన్ ని ట్రాప్ చేశాడు. స్నేహంగా ఉంటూ చనువుగా మాట్లాడుతూ... గత డిసెంబర్ లో ఫోన్ పే చేస్తాను క్యాష్ ఇవ్వాలని కోరి, ఆ విధంగా రూ.4,500 ఫోన్ పే చేశాడు. ఆ తర్వాత కూడా రెండు నెలలు బాగానే ఉన్నాడు. అనంతపురం వినాయక నగర్ లోని ఓ ఇంటిని ఈ ఏజెంట్ ఎర్రి స్వామి ఇతరులకు కొనిచ్చాడు. ఆ తర్వాత అసలు యజమానికి ఉన్న మరో

**లేడీ లీడర్ అండతో సాఫ్ట్వేర్ ఇంజనీర్ రాఘవ వికృత చేష్టలను పాఠకులకు వివరిస్తాం. యజమానికున్న రెండు ఆస్తులలో ఒక ఆస్తిని కొని విలువైన మరో ఆస్తిని తమ పేరుపై టైటిల్ ట్రాన్స్ఫర్ చేయాలని మూడవ సచివాలయ అడ్మిన్ పై జరుగుతున్న వ్యవహారాలన్నిటిని కథనాల ద్వారా పాఠకులకు వివరిస్తాం.**

ఇంటిని తమ పేరిట బదలాయింపు చేయించాలని అనంతపురం మూడో నెంబర్ సచివాలయ అడ్మిన్ బోయ రవిని పలు సందర్భాల్లో ఒత్తిడి చేశారు. సరైన డాక్యుమెంట్స్ లేకుండా ఇతరుల ఆస్తిని చేయడం కుదరదని, మీరు కొన్న ఇంటిని మాత్రమే చట్ట పరిధిలో తాను చేయగలరని స్పష్టం చేయడంతో అప్పటికే ట్రాప్ చేసిన ఫోన్ పే స్క్రీన్ షార్ట్ లు సిద్ధంగా పెట్టుకుని ఇతర వ్యక్తులను విలేకరుల పేరిట బోయరవి వాట్సాప్ కు మెసేజ్లు చేయించడం, ఫోన్, వాట్సాప్ కాల్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. అయినప్పటికీ మూడవ సచివాలయ అడ్మిన్ బోయరవి ఈ పని చేస్తే.. ఇన్ని సంవత్సరాలు నాకు ఉన్న మంచి పేరు చెడిపోతుంది. ఎప్పటికైనా ఇది మీ మెడకు సైతం చుట్టుకుంటుంది. వద్దు వద్దు అని పదేపదే చెబుతున్న వినకుండా.. మేము చెప్పినట్టు ఆ ఆస్తిని బదిలీ చేయడంతో పాటు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా మానసిక వేదనకు గురి చేయడంతో పాటు శుక్రవారం సచివాలయ అడ్మిన్ బోయరవిని మ్యాన్ హ్యాండిలింగ్ చేస్తూ పిడి గుద్దులు గుద్దారు. ఇప్పటికైనా మాకు కావాల్సిన డోర్ నెంబర్ మాపై టైటిల్ ట్రాన్స్ఫర్ చేస్తే మాకు ఆస్తి వస్తుంది. లేకపోతే మేము చేయాల్సినవన్నీ చేస్తామని ఆ ఏజెంట్ తో పాటు సాఫ్ట్వేర్ చిత్రచేడు రాఘవ హెచ్చరించాడు. నగరపాలక సంస్థ ఎస్ఇ రాజశేఖర్ కు ఫిర్యాదు సైతం చేశారు.

**బ్లాక్ మెయిల్ చేస్తే సహించం.. సచివాలయ ఉద్యోగుల సంఘం నేతలు..**

సచివాలయ ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేసి, అక్రమాలకు పాల్పడాలని చూస్తే సహించేది లేదు. మూడవ సచివాలయ అడ్మిన్ రవిని ట్రాప్ చేసి బ్లాక్మెయిల్ చేసిన సంఘటనపై మేము కూడా ఫిర్యాదు చేస్తాం. సచివాలయ ఉద్యోగులకు ఉన్నతాధికారులు అండగా నిలవాలని సచివాలయ ఉద్యోగులు కోరారు.

## మాదక ద్రవ్యాలపై యువతి, యువకులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై సుమన్**

శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని విద్యార్థులు యువతీ యువకులు మాదకద్రవ్యాలపై అవగాహన కలిగి ఉండాలని సెట్టూరు ఎస్సై సుమన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలు వాడడం వలన కలిగే అనర్థాల గురించి క్లుప్తంగా వివరించారు. ముఖ్యంగా విద్యార్థులకు ప్రజలకు మత్తుపదార్థాల వలన కలిగే శారీరక మానసిక దుష్ప్రభావాలపై వివరించడం జరిగింది. అంతేకాకుండ ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం ఉండే చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. గంజాయి గుట్కా సిగరెట్లు ఈ సిగరెట్లు వంటి మత్తు పదార్థాల వలన దీర్ఘకాలిక ఆరోగ్యం పరమైన సమస్యలు తలెత్తుతాయని అన్నారు. మరి ముఖ్యంగా చెడు స్నేహితుల ప్రభావం సామాజిక ఒత్తిళ్ళు డ్రగ్స్ వైపు తీసుకెళ్లే విధానం గురించి సవివరంగా విద్యార్థులకు తెలియజేశారు. మాదకద్రవ్యాలు వినియోగించడం




వలన విద్య భవిష్యత్ మరియు కుటుంబం పై కలిగించే ప్రతికూల ప్రభావాలను క్షుణ్ణంగా తెలియజేశారు. అలాగే ఎన్ డి పి ఎస్ చట్ట ప్రకారం అక్రమ రవాణా నిల్వలు వినియోగంపై విధించే శిక్షలను కూడా సవివరంగా తెలియజేశారు. పాఠశాలలు మరియు పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ పై అప్రమత్తంగా ఉండాలని ఏ అనుమానాస్పద సమాచారం ఉన్న యెడల వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలియజేశారు.

# శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన

## శ్రీరామ్ కు ఘన స్వాగతం పలికిన మల్లాకాలువ గ్రామస్థులు



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** ధర్మవరం మండలం మల్లాకాలువ గ్రామంలో జరిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు శుక్రవారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన శ్రీరామ్ కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు శ్రీరామ్ కు ప్రత్యేకంగా ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణంతో ఒక ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తోందన్నారు. గ్రామస్థులంతా ఐక్యంగా ఆలయం నిర్మిస్తున్నారని.. ఇది మంచి పరిణామమన్నారు. గ్రామాల్లో ఉత్సవాలు, జాతరలు అందరి ఐక్యతకు చిహ్నంగా ఉంటాయన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ఈప్రాంత ప్రజలపై ఉండాలని.. పాడిపంటలతో రైతులంతా సంతోషంగా ఉండాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గొట్లూరు శ్రీనివాసులు మేకల రామాంజనేయులు విజయ సారథి,,జంగం నరసింహులు, తలారి వంట రమేష్,,సంజీవ రాయుడు,అమర రవి,సూరి, వన్నూరప్ప, మహేష్,ప్రసాద్,డీలర్ రవీంద్ర రెడ్డి,జనార్ధన్ రెడ్డి, తదితరాలు పాల్గొన్నారు.

## డిమాండ్లను నెరవేర్చాలంటూ సిడిపిఓ కు వినతి



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి సిడిపిఓ రాధిక కు శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాళ్లు తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో ప్రభుత్వం ఐసిడిఎస్కు నిధులు పెంచాలని, అంగన్వాడీలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మిగిలిన మినీ సెంటర్లను అప్గ్రేడ్ చేయాలని, సంక్షేమ పథ కాలు అమలు చేయాలని, కదిరి ప్రాజెక్టులో పెండింగ్లో ఉన్న 18 నెలల కూరగాయల బిల్లులు ఇవ్వాలని, ఆగిపోయిన ప్రభుత్వ అంగన్వాడి సెంటర్లకు నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సుజాత, ప్రమీల, పద్మ, రాణి, సువర్ణ, భారతి, రామలక్ష్మి, పుష్ప, పెద్దక్క, సంజన, రేణుక సిఐటియు నాయకులు ముస్తాక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షర సేద్యానికి రూ. 1,00,116/- భారీ విరాళం ప్రకటించిన పూజారి ప్రసాద్



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని మాకొడికి గ్రామస్థులు కొనియాడారు. స్థానిక శాసనసభ్యులు సురేంద్ర బాబు ఇచ్చిన పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, ఆయన అభిమాని తెలుగుదేశం పార్టీ నాయకుడు పూజారి ప్రసాద్ తన ఉదారతను చాటుకున్నారు. అక్షర సేద్యానికి భారీ విరాళం ప్రకటించిన పూజారి ప్రసాద్ మాకొడికి గ్రామానికి చెందిన పూజారి ప్రసాద్ పాఠశాల అభివృద్ధి కోసం రూ. 1,00,116 /- నగదును విరాళంగా ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆయన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు కి అందజేశారు.

## తలుపుల భార్గవ్‌ని ఆశీర్వదించిన బాలకృష్ణ దంపతులు



**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని చౌడేశ్వరి కాలనీకి చెందిన పట్టణ తెలుగు యువత ప్రెసిడెంట్ తలుపుల భార్గవ్ త్వరలో వివాహం చేసుకుంటున్న సందర్భంగా ముందస్తు గా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయన సతీమణి వసుంధర దేవి వారి ఇంటికి కెళ్ళి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయన సతీమణి వసుంధర దేవిలు తలుపుల భార్గవ్ ఇంటికెళ్లి వివాహ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆశీర్వదించారు.అమితంగా అభిమానించే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయన సతీమణి స్వయంగా భార్గవ్ ఇంటికెళ్లి వారిని ఆశీర్వదించడం తో భార్గవ్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ బాలకృష్ణ కు ఆయన సతీమణి వసుంధర దేవి లకు గజమాలతో సన్మానించి పండు పలాలు అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## నీటి సమస్యకు వెంటనే పరిష్కారం

### మోద పంచాయతీ చురుకైన చర్యలు



**పరిగి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మోద పంచాయతీ గొరవనహళ్లిలో గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తడంతో మోద పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించారు. గ్రామ చెరువులో ఉన్న త్రాగునీటి బోరు మరియు మరో బోరులో సాంకేతిక లోపాలు ఏర్పడటంతో నీటి సరఫరా అంతరాయం కలిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మోద పంచాయతీ కన్వీనర్ నాగేంద్ర శుక్రవారం వెంటనే చర్యలు తీసుకుని మరమ్మతు పనులు ప్రారంభించించారు. సిబ్బందితో కలిసి బోర్లను సరిచేసి తాగునీటి సరఫరాను తిరిగి పునరుద్ధరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తిప్పన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొని పనులను పర్యవేక్షించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పంచాయతీ అధికారులను అభినందించారు.ప్రజా సమస్యలపై వెంటనే స్పందించడం స్థానిక పాలనపై నాగేంద్ర పై నమ్మకాన్ని పెంచుతోంది అని తెలిపారు.

# పరిగి మండలంలో రీ సర్వే పరిశీలన... రైతులకు ఆర్డీఓ సూచనలు



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండల పరిధిలోని సిరేకోలం రెవెన్యూ గ్రామానికి చెందిన జంగాలపల్లి గ్రామ పొలాల్లో కొనసాగుతున్న రీసర్వే ప్రక్రియను పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ శుక్రవారం స్వయంగా తనిఖీ చేశారు. భూముల విభజన, రాస్తా సమస్యలు మరియు సరిహద్దులపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలకు ఆయన ప్రత్యక్షంగా సమాధానాలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, గ్రౌండ్ ట్రూథింగ్ సమయంలో రైతులు తప్పనిసరిగా హాజరై తమ భూముల అసలు హద్దులను చూపించాలని సూచించారు. అలా చేసినప్పుడే భూమి విస్తీర్ణం ఖచ్చితంగా నిర్ధారణ అవుతుందని తెలిపారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న రహదారులను కూడా భూమి పటంలో గుర్తించి నమోదు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రీ--సర్వే ప్రక్రియ పారదర్శకంగా జరగాలని అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. సర్వే సిబ్బంది ముందుగానే నోటీసులు జారీ చేసి సమాచారం అందిస్తారని, రైతులు తమకు సంబంధించిన అన్ని భూమి రికార్డులు తీసుకుని సర్వే సమయంలో హాజరు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిగి మండలం తహసీల్దార్ హసీనా సుల్తానా మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిద్దేశ్వర గ్రామ రెవెన్యూ అధికారి గంగాధర గ్రామ సర్వేయర్‌తో పాటు సంబంధిత పొలాల రైతులు పాల్గొన్నారు. రైతుల సహకారంతోనే ఖచ్చితమైన రీ--సర్వే పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు.

## జిల్లా సబ్ జూనియర్ బాలికల హాకీ జట్టు ఎంపిక పోటీలు



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని హైస్కూల్ మైదానం నందు ఈనెల 22వ తేదీ ఉదయం 9 గంటలకు సత్యసాయి జిల్లా సబ్ జూనియర్ బాలికల హాకీ జట్టు ఎంపికలు జరుగునని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్,హాకీ శ్రీసత్యసాయి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బి. సూర్యప్రకాష్ తెలియజేశారు ఈ ఎంపిక పోటీలలో పాల్గొనబోవు సబ్ జూనియర్ క్రీడాకారులు 01-01-2010 తరువాత జన్మించి ఉండాలని,ఎంపికలకు హాజరగు క్రీడాకారులు తమవెంట ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలని ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన బి.ఎస్.మక్బుల్



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని చిన్న మిట్ట వద్ద ఆశ్రమం నందు ఉన్నటువంటి కొద్దిరోజుల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకొంటున్న సోమయాజుల పల్లి కి చెందిన బండి ఆంజనేయులును శుక్రవారం కదిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త బి.ఎస్.మక్బుల్ పరామర్శించారు. ఈ సందర్భంగా బండి ఆంజనేయులు ను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని, ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ కన్వీనర్ శంకర్ నాయుడు, నియోజకవర్గ ఎస్సీ అధ్యక్షుడు మేకల నరసింహులు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, ఎంపీటీసీ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ హుస్సేన్ పీరా, నాయకులు అజీమ్, శ్రీరాములు, చంద్ర, గంగన్న, అప్పన్న, అనిల్ పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ కార్యకలాపాలను గ్రామ స్థాయి నుండి పటిష్టం చేయడమే మై టీడీపీ యాప్ ఉద్దేశం...

### జిల్లా ఉపాధ్యక్షులు పరంధామ యాదవ్



**రామగిరి మేజర్ న్యూస్:** పరిటాల సునీతమ్మ మరియు పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఒక శుభపరిణామమే మై టిడిపి యాప్ అని రామగిరి మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయి కార్యకర్తలకు, నాయకత్వానికి మధ్య వారధి ఏర్పడటం పార్టీ బలోపేతానికి ఎంతో దోహదపడుతుంది.రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పరిటాల సునీతమ్మ మరియు ధర్మవరం టీడీపీ ఇన్‌చార్జ్ శ్రీ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు శుక్రవారం రామగిరి మండలంలో మై టిడిపి యాప్ ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ యాప్ యొక్క లక్ష్యం ప్రతి కార్యకర్తను నేరుగా పార్టీతో కనెక్ట్ చేయడం.పార్టీ కార్యకలాపాలను గ్రామ స్థాయి నుండి పటిష్టం చేయడం.ప్రజల ఇబ్బందులను తక్షణమే పార్టీ దృష్టికి తీసుకురావడం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు పరంధామ యాదవ్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయపాటి సుధాకర్ నాయుడు టిఎన్ఎస్ఎఫ్, జిల్లా ఉపాధ్యక్షులు నాగేశం నాయుడు టిడిపి యువ నాయకుడు మారుతి ప్రసాద్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాప్‌ను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మండలంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త తమ మొబైల్ ఫోన్‌లో మై టిడిపి యాప్‌ను వెంటనే ఇన్‌స్టాల్ చేసుకొని, పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సేవకు పునరంకితం కావాలని కోరుతున్నామని అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనగానపల్లి కన్వీనర్ పోతులయ్య రామగిరి మండలం ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలప్ప , రామగిరి మాజీ ప్రెసిడెంట్ ఈడిగ శ్రీనివాసులు రామగిరి యూనిట్ ఇంచార్జ్ గుర్రం శ్రీనివాసులు , గ్రామ కమిటీ అధ్యక్షులు కే విశ్వనాథ్ , బూత్ మెంబర్ యాల నాగరాజు , బూత్ మెంబర్ గంగిరెడ్డి , పేపర్ శ్రీనివాసులు పూజారి చిన్న అక్కులప్ప , కంది బేడల సురేష్ , నరసయ్య , మండల యువ నాయకులు మారుతి ప్రసాద్ , సాకే మారెన్న , పలువురు కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని యాప్‌ను డౌన్‌లోడ్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. పరిటాల కుటుంబం నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఈ కార్యక్రమం ద్వారా స్పష్టమైంది..



దాడి జరుగుతున్న దృశ్యం

## సోలార్ ప్రాజెక్టు
# ఉద్యోగులపై దాడి..
### జిల్లా ఎస్పీకి ఫిర్యాదు

**గుత్తి మేజర్ న్యూస్ :** మండలంలోని బేతాపల్లి గ్రామ శివారులోని రెవెన్యూ సోలార్ ప్రాజెక్టు కంపెనీలో పనిచేస్తున్న జనరల్ మేనేజర్ వేంకటేశ్వర రెడ్డి, అడ్మిన్ కిషోర్ విరుపానిపై గుత్తికి చెందిన హాటల్ యాజమాని వారి అనుచరులు శుక్రవారం దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు..గుత్తి కి చెందిన హాటల్ యాజమాని రవితేజ నారాయణ స్వామి తనకు చెందిన టిప్పర్‌తో ఇసుకను తరలిస్తున్నారన్నారు కాగా ఒక ట్రిప్ టిప్పర్ ఇసుక రూ 15 వేలు కొనసాగుతున్న నేపథ్యంలో సంబంధించిన యాజమాని తమ టిప్పర్‌కు రూ 25వేలు అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిసింది. మీరు చెప్పిన రేటు ఇవ్వలేమని ఇసుకను నిరాకరించారు దాంతో సదరు యాజమాని తమ అనుచరులు 10మందితో కలిసి పని జరిగే ప్రాంతానికి వెళ్లి దౌర్జన్యం చేసి కంపేని ఉద్యోగులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన ఉద్యోగులు పోలిస్ స్టేషన్‌లో రవితేజ, నారాయణ స్వామితో పాటు పలువురిపై జిల్లా ఎస్పీ ఫిర్యాదు చేశారు.బాదితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

## బాల్య వివాహలు చేస్తే కఠిన చర్యలు
### .. అంగన్వాడీ సూపర్వైజర్ సురేఖ



**కూడేరు మేజర్ న్యూస్ :** బాల్య వివాహలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతా యని ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ పేర్కొన్నారు. శుక్రవారం కూడేరు మండలం ఇప్పేరు గ్రామ పంచాయితీలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహలు చేస్తే కఠిన చర్యలు తీసుకు ంటారన్నారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహిం చారు. ఆమెతోపాటు పాఠశాల హెచ్ఎంలు రవీంద్రనాథ్, ఓబుళపతి, అంగన్వాడీ వర్కర్ పారిజాత, నిర్మలదేవి, చింతలమ్మ, లక్ష్మిదేవి, ఎంఎస్కె శాంతికుమారి, వైద్యసి బ్బంది లక్ష్మిదేవి, రాణి, ఆశావర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను సంపూర్ణంగా నిర్మూలిద్దాం



**రాప్తాడు మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలను సంపూర్ణంగా నిర్మూలిద్దం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి అన్నారు. శుక్రవారం రాప్తాడు అంగన్వాడీ సెంటర్లలో మహిళలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగన్వాడి సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు గ్రామంలోని మహిళలకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని 18 సంవత్సరాలు పూర్తయిన తర్వాతే అమ్మాయికి వివాహం చేయాలని లేకపోతే లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష పడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవాహాలు ఎక్కడైనా జరుగుతుంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ్ కుమారి భారతి ,లక్ష్మీ ,సావిత్రి ,ముత్యాలమ్మ తదితర సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన హెంజేరు
# సిద్ధేశ్వరుని బ్రహ్మారథోత్సవం



**అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 20:** మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన ప్రాచీన శ్రీ సిద్ధేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ఈ బ్రహ్మ రథోత్సవానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు హాజరైనారు. భక్తుల జన సంద్రోహ నడుమ సిద్దేశ్వరుని బ్రహ్మారథోత్సవం కిటకిట లాడింది. భక్తులు మానవరూప శివుని (యోగి రూపం) దర్శనం ఇక్కడ ప్రత్యేకత. హేమావతి శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ ప్రత్యేకతలు చారిత్రక నేపథ్యం ఉంది. ఈ క్షేత్రాన్ని 7 వ శతాబ్దంలో నొళంబు రాజులు నిర్మించారు. దీనిని అప్పట్లో 'హెంజేరు' అని పిలిచేవారు. మానవరూప శివుడు



సాధారణంగా శివలింగ రూపంలో ఉండే శివుడు, ఇక్కడ అరుదుగా మానవరూపంలో (యోగిగా) పెద్ద రాతి విగ్రహంతో స్వామివారు దర్శనమిస్తారు. బ్రహ్మ రథోత్సవం శివరాత్రి జాతరలో భాగంగా జరిగే బ్రహ్మ రథోత్సవం, పూల రథం, అగ్ని గుండం, మరియు చిన రథోత్సవం వంటి కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణ. భక్తుల రద్దీ రథోత్సవం రోజున స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు, కోనేరులో స్నానం ఆచరించి మొక్కులు చెల్లిస్తారు. అద్భుతమైన శిల్పకళ ప్రకారం, ఈ ఆలయంలో ఉండే విగ్రహాలు, శిల్పకళ పర్యాటకులను, భక్తులను అమితంగా ఆకట్టుకుంటాయి. బ్రహ్మరథోత్సవం కు టెంకాయలతో చక్రాలకు కొట్టి, బొరుగులు చెల్లి, రథోత్సవానికి పెద్ద పెద్ద పూల హారాలతో అలంకరణ చేసి పురవీధుల గుండా రథం సాగుతుండగా భక్తులు ఓం నమశివాయ అంటూ స్వామి వారి కృపకు పాత్రులైనారు. అలానే మడకశిర సిఐ రాజకుమార్ నేతృత్వంలో పోలీసు సిబ్బంది తో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణం నందు అమెరికాలో స్థిరపడిన హేమావతి వాసులు వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. బ్రహ్మరథం నందు స్వామి వారిని ఆసీనపరిచి ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఖరేగౌడ్ మరియు ఈవో నరసింహారాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన
# హైదరాబాద్ సిపి సజ్జనార్



**లేపాక్షి మేజర్ న్యూస్:** ప్రపంచ పర్యాటక క్షేత్రంగా పేరుందిన లేపాక్షి వీరభద్ర ఆలయాన్ని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తని మండల చైర్మన్ కరణం రామానందన్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ కుమార్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దుర్గాదేవి వీరభద్ర స్వాములకు సజ్జనార్ దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం సజ్జనర్ మాట్లాడుతూ లేపాక్షి ఆలయం ప్రముఖ పర్యాటక క్షేత్రంగా పేరుందిందన్నారు. దేశం నలమూలల నుండి ఆలయ సందర్శనకు పర్యాటకులు భక్తులు రావడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బద్రి ,చంద్రశేఖర్, అడ్వకేట్ సురేష్, గంగాధర్ వీరి వెంట ఉన్నారు.

## ఎల్లమ్మ దేవి ఆలయ నిర్మాణానికి రూ.1.25 లక్షలు విరాళం అందించిన డాక్టర్ బత్తల హరిప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి రూరల్ పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి పంచాయతీ దేవానంద్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్నశ్రీఎల్లమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ రూ.1,25,000 లు విరాళాన్ని అందించారు. ముందుగా ఆయన రాకపై కాలనీ వాసులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ కు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. డాక్టర్ బట్టల హరిప్రసాద్ అందజేసిన విరాళంతో ఆలయంలో గ్రానైట్ బండల పరుపు నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నే బత్తల హరిప్రసాద్ కు దేవానంద్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ అనుమతులు లేకుండా
# మద్యం, నాటు సారా విక్రయించరాదు
### – ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగ మద్దయ్య



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక మధ్యము కానీ నాటు సారాగాని అక్రమంగా విక్రయించరాదని అలా విక్రయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. అనంతరం ధర్మవరం ఎక్సైజ్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించారు. ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపులో ప్రతి బాటిల్ ను స్కాన్ చేసి అమ్మకాలు జరపాలని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా తరచుగా బెల్ట్ షాపులు పై దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేయాలని, ఎక్సైజ్ నేరములు చేసే వ్యక్తులను, పాత నేరస్థులను బైండోవర్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి షాప్ లో ఎమ్మార్పీ రేట్లను పక్కాగా అమలు చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ శ్రీరామ్, ఎక్సైజ్ సీఐ చంద్రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రం - పిల్లల భవిష్యత్తుకు పునాది
### డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులకు ఇంటర్వ్యూలు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి కళ్యాణదుర్గం, కంబదూరు,కనేకల్, రాయదుర్గం ప్రాజెక్టులు ఉరవకొండ ప్రాజెక్టులోని బెలుగుప్ప మండలం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలకు పోస్టులకు 58 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆర్ డి ఒ కార్యాలయం శుక్రవారం ఇంటర్వ్యూను నిర్వహించారు. 58 మంది అభ్యర్థుల గాను ఈ ఇంటర్వ్యూకు 6 మంది గై హాజరయ్యారు. ఈ ఇంటర్వ్యూ ఉదయం 9. గంటలకు ప్రారంభమైంది. .అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరయ్యారు. అభ్యర్థులకు ఇంటర్వ్యూలను జిల్లా వైద్యాధికారి ఈ వి దేవి, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆర్డీవో వసంత బాబు, డివిజన్ కమిటీ కోఆర్డినేటర్ రాజేష్ కుమార్, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న నిర్వహించారు.



# ప్రశ్నోత్తరాల కోసం మీ హోం వర్క్ స్ఫూర్తిదాయకం

- మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు ఉప స్పీకర్ ప్రశంస
- ఆసుపత్రుల అభివృద్ధి, సేవలపై సభలో సమగ్ర వివరణ

**శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చిన వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌ను సభాధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీ రఘురామకృష్ణంరాజు ప్రశంసించారు. సభ్యులకు సమాధాలిచ్చేందుకు మంత్రి హోంవర్క్ బాగా చేశారని సభ ఉపాధ్యక్షులు వ్యాఖ్యానించారు.**

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:

అనంతపురంలోని సర్వజనాసుపత్రి అభివృద్ధి, ఆ ప్రాంత ప్రజల అవసరాల మేరకు వైద్య సేవలు ఈ ఆసుపత్రి ద్వారా అందుతున్నాయా అని అనంతపురం అర్బన్ శాసన సభ్యులు శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ప్రధాన ప్రశ్నను సంధించారు. ఆయనతో పాటు పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూరారెడ్డి పలు అనుబంధ ప్రశ్నలను లేవనెత్తగా మంత్రి సత్యకుమార్ యాదవ్ పూర్తి వివరాలతో కూడిన సమాధానమిచ్చి సభాధ్యక్షుని మన్నన పొందడం గమనార్హం. ప్రధానంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సత్య కుమార్ యాదవ్ సమాధానం ఇస్తూ అనంతపురం సర్వజనాసుపత్రిలో 560 పడకలు మాత్రమే మంజూరు కాగా ప్రస్తుతం మొత్తం 1348 పడకలతో విస్తృతమైన సేవలు ప్రజలకు అందుతున్నాయని, ఇందులో 1205 సాధారణ పడకలుండగా మరో 143 ఐసియు పడకలున్నాయని మంత్రి వివరించారు.

> **• గత ప్రభుత్వం రూ.1000 కోట్ల మేర బకాయిలు పెట్టి సరఫరాదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన మొదట్లో ఈ విషయంలో సమస్యలు ఎదురైన మాట వాస్తవమేనని సభకు తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం బకాయిలను చెల్లించి మందుల సరఫరా వ్యవస్థను గాడిన పెట్టడంతో మందుల సరఫరా సజావుగా జరుగుతోందని మంత్రి అన్నారు.**

అనంత ఆసుపత్రిలో ఎంసిహెచ్ నిర్మాణం కోసం గత ప్రభుత్వం 2020లో పరిపాలనా అనుమతి ఇచ్చిన అనంతరం పనులు మందకొడిగా సాగాయని, తొలుత మొత్తం 7 అంతస్తులతో ఈ బ్లాకు నిర్మాణం జరగాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినా 2 ఫ్లోర్ల నిర్మాణాలను మాత్రమే గత ప్రభుత్వం చేపట్టిందని, అయితే 5 అంతస్తుల నిర్మాణ పనులకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

• అనంతపురం ఆసుపత్రిలో పరిశుభ్రత(శానిటేషన్) మరియు భద్రత(సెక్యూరిటీ) సేవలకు సంబంధించి సభ్యురాలు పల్లె సింధూరారెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సవివరమైన సమాధానమిచ్చారు. ఈ రెండు సేవలకు సంబంధించి పక్కా లెక్కలతో సిబ్బంది అవసరాల్ని గుర్తించి వివిధ ఏజెన్సీలకు సేవల బాధ్యత అప్పగించామని, ఈదిశగా ఎఫ్ఆర్‌యస్(ఫేషియల్ రికగ్నిషన్ సిస్టం) ఆధారంగా సిబ్బంది కేటాయింపు, హాజరులను పర్యవేక్షిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ సభకు వివరించారు. సిబ్బంది కేటాయింపులు లక్ష్యాల మేరకు జరగకపోయినా ఇతర ఏమైనా అక్రమాలు జరిగితే జరిమానాలను విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సభలో స్పష్టం చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ఆలయాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పూజలు

**పాల్గుణ శుక్రవారం సందర్భంగా ఆలయాల సందర్శన**

**విజయవాడ దుర్గమ్మ, దశావతార వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు**



**రామగిరి మేజర్ న్యూస్:** అత్యంత పవిత్రమైన పాల్గుణ శుక్రవారం సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పలు ఆలయాలను సందర్శించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆమె విజయవాడ ప్రాంతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని, నంబూరు, నాగార్జున యూనివర్సిటీ సమీపంలోని దశావతార వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే సునీతకు ఆలయ మర్యాదాలతో అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. పాల్గుణ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని, వెంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

## సొంత ఇంటికి భూమి పూజ చేసిన

# బాలయ్య దంపతులు





**హిందూపురం మేజర్ న్యూస్:-** స్థానిక పట్టణంలోని వన్నమ్మ కాలనీ సమీపంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం నూతనంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. వేదమంత్రాలతో నూతన గృహ నిర్మాణానికి చేపట్టిన పూజా కార్యక్రమం లో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆయన సతీమణి వసుంధర దేవి పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఎంపీ బి కే పార్థసారథి.మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి,టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై నందమూరి బాలకృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు నందమూరి కుటుంబానికి విడదీయరాని బంధం ఉందని నందమూరి తారక రామారావు ని ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రి చేసిన ఘనత ఈ ప్రాంత ప్రజలకే దక్కుతుందని తెలిపారు,తన తండ్రి తోపాటు అన్న హరికృష్ణ, తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించడం ఎంతో సంతోషమని ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోవడానికి అహర్నిశలు కష్టపడుతున్నానని తెలిపారు.పుట్టింది మద్రాసు ,పెరిగింది హైదరాబాద్ ప్రాణం ఉన్నంతవరకు హిందూపురం లోనే ఉంటానన్నారు.మా నాన్న జూబ్లీహిల్స్ లో కట్టించిన ఇంటిలోనే కాపురం ఉన్నానని తనకు ఎక్కడ కూడా సొంత ఇల్లు లేదని తెలిపారు.హిందూపురంలో సొంత ఇల్లు కళ నెరవేరుతుందని పేర్కొన్నారు.తాను పుట్టింది చెన్నైలో పెరిగింది హైదరాబాదులో నాన్నగారి ఆశీస్సులతో కళామతల్లి ఆశీర్వాదంతో సినీ రంగంలో ప్రవేశించి ప్రజల అభిమానాన్ని పొందానన్నారు. తన తండ్రి వారసుడిగా సినీ రంగం తో పాటు రాజకీయ రంగ ప్రవేశం చేసి హిందూపురంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని తెలిపారు.నియోజకవర్గ ప్రప్రజల అభిప్రాయం మేరకు అందరికీ అనుకూలంగా ఉండే విధంగా హిందూపురం పట్టణంలో తాను సొంత ఇల్లు నిర్మించుకుంటున్నానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర ,శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ ,తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి దురహంకారానికి

# పరాకాష్ట..

- అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి చిత్రపటాన్ని ప్లకార్డుగా వాడుతారా..
- వైకాపా స్వార్ధ రాజకీయాలకు వెంకన్నను వాడుకుంటారా..?
- ఇది ముమ్మాటికి జగన్ దిగజారుడు రాజకీయమే...
- శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల తీరు తీవ్ర ఆక్షేపనియం...
- యావత్ హైందవ సమాజానికి.. శ్రీనివాసుడి భక్తులకు వైసిపి సభ్యులు క్షమాపణ చెప్పాల్సిందే..
- జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ డిమాండ్..



**అనంతపురం మేజర్ న్యూస్ :** వైసిపి దురహంకారానికి ఇది పరాకాష్ట. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు చిత్రపటాన్ని కాళ్లకు చెప్పులు వేసుకుని ప్లకార్డుగా ఎలా వాడుతారు అని జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసిపి తన స్వార్ధ రాజకీయాలకు వెంకటేశ్వర స్వామిని వాడుకోవడం.. ఇది ముమ్మాటికి జగన్ దిగజారుడు రాజకీయమే అని అన్నారు. పెద్దల సభగా భావించే శాసనమండలిలో వైసిపి సభ్యుల తీరు తీవ్ర అక్షయపనీయంగా ఉందన్నారు. జగన్ ఆదేశాల మేరకే ఈ వ్యవహారం నడిచిందని, యావత్ హైందవ సమాజానికి.. శ్రీనివాసుడి భక్తులకు వైసిపి సభ్యులు క్షమాపణ చెప్పి తీరాలని భవాని రవికుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హైందవ ద్రోహులుగా వారు చరిత్రలో మిగిలిపోతారన్నారు.

ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116

# ఫీజు బకాయి విడుదల పోస్టర్లను ఆవిష్కరించిన తెదేపా నాయకులు

**నారా లోకేష్ చొరవతోనే ఎన్ డీ ఏ ప్రభుత్వం 2986 కోట్ల ఫీజ్ రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల**

**రియంబర్స్మెంట్ బకాయిల విడుదలతో హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి లోకం**

**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున పేరుకుపోయిన ఫీజురీఎంబర్స్మెంట్ బకాయిలను ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే 2986 కోట్ల రూపాయలను విడుదల చేయడం హర్షనీయమని గత ప్రభుత్వ హయాంలో కాలేజ్ యాజమాన్యానికి ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేసేవారని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారదర్శకంగా ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల జరుగుతోందని తెలుగుదేశంపార్టీ నాయకులు తెలియజేశారు. పట్టణ టిడిపి కార్యాలయంలో ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిల విడుదల పోస్టర్లను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల హక్కులను కాల రాసిందని నారా లోకేష్ విద్యాశాఖ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విద్యా వ్యవస్థను సమూలంగా మార్పులు చేయడం జరిగిందని తెదేపా నాయకులు అన్నారు. అదే విధంగా రాష్ట్రంలో విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, డీఎస్సీ ద్వారా దాదాపు 14 వేలకు పైబడి టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని,త్వరలోనే నారా లోకేష్ నాయకత్వంలో మరో 4 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా తెదేపా నాయకులు తెలియజేశారు.ఇది మంచి ప్రభుత్వమని ఇది మన ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.



మై టిడిపి యాప్ ద్వారా తెదేపాలో ప్రతి ఒక్కరికి అవకాశాలుబి
మై టిడిపి యాప్ ద్వారా తెలుగుదేశం పార్టీలో ప్రతి నాయకునికి కార్యకర్తకి వారి పనితీరు ఆధారంగా పార్టీలో మరియు నామినేటెడ్ పోస్టులలో పదవులు లభిస్తాయని తెలుగుదేశంపార్టీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ మై టిడిపి యాప్ క్యాలెండర్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవిష్కరించారు నియోజకవర్గంలో ఉన్న 64 వేల మంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మై టిడిపి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి డైరెక్టర్లు కమతం కాటమయ్య రాళ్లపల్లి షరీఫ్ , నియోజవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి,మేకల రామాంజనేయులు ,పరిసే సుధాకర్ ,సంధ రాఘవ, ఫణి కుమార్ , నాగూర్ హుస్సేన్, పురుషోత్తం గౌడ్, కొత్తపేట ఆది , జింక పురుషోత్తం,కేసు గళ్ళ శ్రీనివాసులు,విజయ్ సారధి,జంగం నరసింహులు, చింతపులుసు పెద్దన్న, తలారి వంట రమేష్, సిబిఎన్ రామకృష్ణ ఇర్షాద్ అమర సుధాకర్, బడన్నపల్లి రామంజి, చట్టా లక్ష్మీనారాయణ, గోసల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## కరికెరా పంచాయితీ ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన అవగాహన సదస్సు

**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండల పరిధిలోని కరికెరా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.ఎన్. నరసయ్య హాజరై, గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కరికెరా గ్రామం రాష్ట్రం, జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిలవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనలో ప్రతి సంఘ సభ్యుడు చురుకుగా పాల్గొనాలని సూచించారు. సి.సి. రామాంజినేయులు మార్చి 8వ తేదీ లోపు గ్రామాన్ని ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన గ్రామంగా తీర్చిదిద్దాలని సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి డి.పి.ఎం హెచ్.ఆర్. రామిరెడ్డి, ఏ.పి.ఎం ఎస్.ఆర్. నాగరాజు, ఏ.పి.ఎం సురేష్, ఎల్.సి.సి లక్ష్మీకాంత, పీడీ సి.సి. ఆంజనేయులు, ఎఫ్.పి.ఓ సి.సి. దేవరాజు, వి.వో ఏ. రాఘవేంద్ర, వి.వో లీడర్లు కరియమ్మ, అంబుజా, సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు హాజరయ్యారు. గ్రామ ప్రజలు, సంఘ సభ్యులు, వి.వో లీడర్లు, అధికారులు కలిసి ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలనపై చర్చించి, గ్రామాన్ని శుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దే దిశగా నిర్ణయాలు తీసుకున్నారు.



## ఎంటర్ప్రెన్యూర్షిప్ బూట్ క్యాంప్ నకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఎంపిక..

**అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం ఆర్ట్స్ కళాశాల బి.కాం (కంప్యూటర్ అప్లికేషన్స్) విద్యార్థులు పి. సిద్దేశ్ కుమార్, వి. వరుణ్ కుమార్ మంగళగిరిలోని రతన్ టాటా ఆవిష్కరణ కేంద్రం లో 2026 ఫిబ్రవరి 23 నుండి 27 వరకు నిర్వహించనున్న ఎంటర్ప్రెన్యూర్షిప్ బూట్ క్యాంపు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బూట్ క్యాంప్ లో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యాపార ప్రణాళిక రూపకల్పన వంటి ఎంటర్ప్రెన్యూరియల్ నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు యువతను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని, సమాజ అభివృద్ధికి దోహదపడే కొత్త ఆలోచనలు, స్టార్టప్లకు మార్గం సుగమం చేస్తాయని ఆమె వివరించారు. ఇటువంటి కార్యక్రమాల్లో మరింత మంది విద్యార్థులు పాల్గొని తమ వ్యాపార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా. పద్మశ్రీ సూచించారు.ఈ సందర్భంగా ఎంటర్ప్రెన్యూర్షిప్ కోఆర్డినేటర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ బూట్ క్యాంప్ ద్వారా విద్యార్థులు వ్యాపార అవకాశాల గుర్తింపు, మార్కెట్ విశ్లేషణ, ఆర్థిక నిర్వహణ, మరియు స్టార్టప్ నిర్వహణ వంటి అంశాల పై అనుభవాత్మక అవగాహన పొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా వాణిజ్య విభాగాధిపతి ఎం. వెంకటస్వామి మాట్లాడుతూ.. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, స్వయం ఉపాధి వైపు దృష్టి సారించేందుకు ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ విద్యతో పాటు వ్యాపార దృక్పథాన్ని కూడా అభివృద్ధి చేసుకోవాలని, సమాజ అవసరాలకు అనుగుణంగా నూతన ఆలోచనలను ఆచరణలోకి తీసుకురావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీరాములు నాయక్, ప్రభాకర్ రెడ్డి, మల్లికార్జున, కేసాలు, సుమంగలి, శర్మిల, మంజునాథ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.



## నిరవధిక సమ్మె లో "సహకార సంఘాల ఉద్యోగులు"

**సంఘీభావం ప్రకటించిన సీపీఎం, సీపీఐ, ఎస్ఎఫ్ఐ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా స్థానిక ఏడీసీసీ బ్యాంకు ముందు ఉద్యోగులు శుక్రవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున, సీపీఎం పార్టీ నాయకులు మధు, రమేష్, అశోక్, చాకలి రామంజి, సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ లు సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపి, దశలవారిగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా యూనియన్ అధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, జనరల్ సెక్రెటరీ డి.శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా నుండి దామోదర్, ప్రతాప్ రెడ్డితో పాటు స్థానిక డివిజన్ సెక్రెటరీలు కేసీ ఆంజనేయులు, కుమార మంగళం, జాయింట్ సెక్రటరీ రమణారెడ్డి మరియు సీఓలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన యువనేత వై ప్రణయ్ రెడ్డి



**కూడేరు మేజర్ న్యూస్ :** కుడేరు మండలం పి నాగిరెడ్డిపల్లి గ్రామ వైసిపి నాయకుడు ఓబుళపతి కూతురు మీనా వెడ్స్ గోవర్ధన్ వివాహ వేడుకలు బుక్కరాయసముద్రము గాయత్రి కల్యాణ మండపం నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు యూత్ వింగ్ జోనల్ అధ్యక్షుడు శ్రీ వై ప్రణయ్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దేవా, సోషల్ మీడియా కన్వీనర్ మల్లికార్జున, సోషల్ మీడియా మండల ప్రధాన కార్యదర్శి ధనుంజయ, మండల యువజన విభాగం కార్యదర్శి మురళి, ఉప సర్పంచ్ రామాంజనేయులు, మాజీ డీలర్ పుల్లన్న బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు ఈశ్వరయ్య, సంగప్ప, రమేష్,వైసిపి శ్రేణులు, కుటుంబ సభ్యులు ,పాల్గొన్నారు.

## ఎద్దల సభలో వైసిపి దిగజారుడు చర్య..

**జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనలతో ప్రతిఘటిస్తాం..**

**జనసేన నగర కార్యదర్శి కె. నాగ విశ్వనాథ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి మహా ప్రసాదం లడ్డు ను కల్తీ చేసి, ఆ పాపాన్ని కడుక్కోకుండా తిరిగి ఎదురుదాడి చేయాలన్న ఉద్దేశంతో వెంకన్న తో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని జనసేన నగర కార్యదర్శి నాగ విశ్వనాథ్ హెచ్చరించారు. వైకాపా దుందుడుకు చర్యలను జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టిసి వరుణ్ సూచనల మేరకు తిప్పి కొట్టే విధంగా ప్రతిఘటిస్తామని అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏడుకొండలకు సంబంధించి చేసిన వ్యాఖ్యలకు ఎలాంటి మూల్యం చెల్లించుకున్నారో వైసిపి నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. పెద్దల సభలో హుందాగా ప్రవర్తించాల్సింది పోయి కాళ్లకు చెప్పులు వేసుకుని కోట్లాదిమంది భక్తుల ఆరాధ్య దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ప్లకార్డుగా వాడటాన్ని నాగ విశ్వనాథ్ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడేలా ప్రోత్సహిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి తక్షణమే హిందువులందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు, జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనలతో భవిష్యత్ ఆందోళన కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

## వెంకన్నతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవు

కార్యదర్శిగా ఎన్నికైన అంబులెన్స్ రమేష



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** నందమూరి బాలకృష్ణ గారిని కలిసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి అంబులెన్స్ రమేష్ హిందూపురం శాసనసభ్యులు, పద్మ విభూషణ్ గౌరవ నీయులు శ్రీ నందమూరి బాలకృష్ణ గారు హిందూపురం పట్టణంలో నిర్మాణం తలపెట్టిన నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అంబులెన్స్ రమేష్ అనంతరం నట సింహం నందమూరి బాలకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి గా నూతనంగా ఎన్నికైన రమేష్ ను అభినందించారు.

## రాష్ట్ర బడ్జెట్ లో చేతి వృత్తి దారులకు మొండి చేయి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రం లో దాదాపు 30 రకాల చేతి వృత్తి దారులకు బడ్జెట్ లో పూర్తి మొండి చేయి చూపించారని చేతి వృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు సి లింగమయ్య విమర్శించారు. శుక్రవారం నగరంలో సిపిఐ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ లో చేనేత కు రూ. 150 కోట్లు,సెలూన్ ల ఉచిత విద్యుత్ కోసం రూ.50కోట్లు కేటాయించి బిసిలకు కానీ విని ఎరుగని రీతిలో బిసిల సంక్షేమం కోసం ఆదరణ 3 పథకం కి బడ్జెట్ లో రూ 1000 కోట్లు నిధులు కేటాయించామని రాష్ట్ర బిసి సంక్షేమము కోసం రాష్ట్ర బి సి సంక్షేమ శాఖా మంత్రి సవిత చెప్పడం వాస్తవాలకు విరుద్ధంగా ఉందన్నారు. రెండు సార్లు ఆదరణ పథకం లబ్ధిదారుల ప్రస్తావన బడ్జెట్ లో లేదన్నారు. రాష్ట్ర జనాభా లో చేతి వృత్తి దారులు 25% ఉన్నప్పటికీ సంక్షేమము కోసం బడ్జెట్ లో ప్రాధాన్యత నివ్వకపోవడం సమాజానికి తరతరాలు గా సేవలందిస్తున్న చేతి వృత్తి దారులకు పూర్తిగా మొండి చేయి చూపడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు ఏ మల్లికార్జున, కుమ్మర్ల శాలివాహన జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, రజక వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు ఫైంటర్ భూషణ, రజక వృత్తిదారుల సమాఖ్య నాయకులు చిన్న నారాయణస్వామి, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య ఆదినారాయణ పాలచర్ల రవి, ఈశ్వరయ్య, నాయకులు మల్లు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు

ఎంపీడీవో విజయలక్ష్మి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని ఎంపీడీవో విజయలక్ష్మి డ్వాక్రా సంఘాల మహిళలకు సూచించారు. శుక్రవారం స్థానిక శ్రీ శక్తి భవన్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో అక్షర ఆంధ్ర పోస్టర్లను ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు చదువు ఎంతో ముఖ్యమని ప్రతి చిన్న పనికి పురుషుల మీద ఆధారపడకుండా వారి సొంత పనులు ఇంటి పనులు చేసుకునేందుకు కొద్దిపాటి చదువు మహిళలకు ప్రాముఖ్యమని అన్నారు. ముఖ్యంగా మహిళలకు దినపత్రిక చదవగలిగేంత చదువు ఉంటే చాలు అని ప్రతి ఒక్కరూ ఇంటి పనులను చక్కదిద్దుకొనేందుకు కనీస చదువు ఎంతో అవసరం అన్నారు. అందుకనే ప్రభుత్వం అక్షరాంధ్ర అనే కార్యక్రమం ద్వారా గ్రామాల్లోని చదువురాని మహిళలందరికీ చదువులు నేర్పించాలని ఉద్దేశంతో వారికోసం ఈ కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించి పదిమంది గ్రూపులను ఏర్పరచి వారందరికీ సాయంత్రం వేళల్లో చదువు నేర్చుకునేందుకు పుస్తకాలను అందిస్తున్నది అన్నారు ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మహిళా సద్వినియోగం చేసుకొని అక్షరాలను నేర్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు చదువు మహిళలకు అవసరమని అన్నారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టే బాధ్యత తల్లితండ్రులదేనని అన్నారు. తల్లిదండ్రులు కొడుకులతో పాటు సమానంగా కూతుర్లని చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అచ్యుతానంద అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్వైజర్ రమణ , మహిళా సంఘాల సిబ్బంది ఉమాదేవి, కవిత , అరుణకుమారి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి15 న బహుళ జాతీయ కంపెనీలతో మెగా జాబ్ మేళా

**హిందూపురం. మేజర్ న్యూస్:** మార్చి 15 న బహుళ జాతీయ కంపెనీలతో హిందూపురంలో నిర్వహించబడే మెగా జాబ్ మేళా పోస్టర్లను స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ,సి ఐ ఈ ఎల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ వారి సహకారంతో విడుదల చేశారు. మార్చి 15 ఆదివారం ఉదయం 9-00 గంటలకు హిందూపురం లోని సప్తగిరి డిగ్రీ కళాశాలలో దాదాపు 100 కి పైగా కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని నందమూరి బాలకృష్ణ తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా లో 100 కి పైగా బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా శ్రీ సత్య సాయి జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరుగుతుందని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా లో వివిధ రంగాల కంపెనీలు హాజరవుతాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎం. ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 15 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9966682246, 9676706976, 9398643930 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.inలో రిజిస్టర్ చేసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బాలకృష్ణతో పుట్టపర్తి కార్యదర్శి రమేష్ బేటి

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** హిందూపురంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలకృష్ణ. టీడీపీ జిల్లా కార్యాలయ కార్యదర్శి అంబులెన్స్ రమేష్ మర్యాదపూర్వక భేటీ. హిందూపురం శాసనసభ్యులు,పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత,నటసింహం నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణంలో నిర్మాణం తలపెట్టిన నూతన గృహ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమంలో ఘనంగా పాల్గొన్నారు.స్థానిక ప్రజలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ హిందూపురం అభివృద్ధి తన ప్రాధాన్య లక్ష్యమని పేర్కొన్నారు.పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తానని,ప్రజల ఆశయాలకు అనుగుణంగా సేవలు అందిస్తానని తెలిపారు.కార్యక్రమం అనంతరం శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన అంబులెన్స్ రమేష్ బాలకృష్ణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రమేష్ గారి ఎన్నికపై బాలకృష్ణ అభినందనలు తెలియజేస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.అలాగే పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి మహాసమాధి దర్శనానికి రావాలని రమేష్ బాలకృష్ణ గారిని ఆహ్వానించారు.దీనికి స్పందించిన బాలకృష్ణ సమయం అనుకూలంగా ఉన్నప్పుడు తప్పకుండా దర్శనం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## సహకార సంఘం అధ్యక్షులు నియమకం

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు, ముద్దలాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం అధ్యక్షులుగా కూడేరుకు చెందిన రామగౌని జయప్రకాస్ గౌడ్, ముంద్దలాపురం గ్రామానికి చెందిన టక్క నారాయణస్వామిలను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కూడేరు సహకార సంఘం అధ్యక్షులుగా కూడేరుకు చెందిన రామగౌని జయప్రకాస్ గౌడ్తో పాటు డైరెక్టర్లుగా కమ్మూరుకు చెందిన పెనకచెర్ల ఎర్రిస్వామి, కరు ట్లపల్లికి చెందిన రాళ్లపల్లి రాజేశ్వరీలు, ముద్దలాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడుగా టక్క నారాయణస్వామితోపాటు కల్లగళ్లకు చెందిన ఈశ్వరయ్య, అంతరగంగకు చెందిన జయమ్మలను నియమించారు. దీంతో కమిటి సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి నేత పయ్యావుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలకు ధన్యవాదాలు తెలిపారు. రైతులకు అవసరమైన సేవలను అందిస్తామని నూతన కమిటి సభ్యులు తెలిపారు. త్వరలోనే ఆర్థిఖ శాఖ మంత్రి సమ క్షంలో ప్రమాణస్వీకరం ఉంటుందని తెలియజేశారు.



## సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర సహాయ కార్యదర్శి బి. రమణయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమానత్వం, మానవ గౌరవం వంటి విలువలు ప్రస్తుత పాలనలో కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉద్దేశించిన పథకాలకు తగిన నిధులు కేటాయించకుండా కేవలం ప్రకటనలకే పరిమితం చేయడం దురదృష్టకరమని విమర్శించారు.విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల లోపం వల్ల పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రులకు తగిన సౌకర్యాలు లేకపోవడంతో సామాన్య ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఉపాధి రంగంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం ఖాళీ ఉద్యోగాల భర్తీ ఆలస్యం కావడంతో యువతలో నిరాశ పెరుగుతోందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అనుసరిస్తోందని, భూములు, సహజ వనరులను పెద్ద సంస్థలకు కేటాయించడం వల్ల స్థానిక ప్రజల జీవనోపాధి దెబ్బతింటోందని ఆరోపించారు.సహాయ కార్యదర్శి సి. మల్లికార్జున మాట్లాడుతూ సమాజంలో నిజమైన సామాజిక న్యాయం నెలకొల్పాలంటే బిఆర్ అంబేద్కర్ చూపిన సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం సూత్రాలను కచ్చితంగా అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో చైతన్యం పెంపొందించి అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొని "సామాజిక న్యాయం అమలు చేయాలి", "రాజ్యాంగ విలువలను రక్షించాలి", "అణగారిన వర్గాలకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి,ఎ.పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు జి. సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, ఈ.కుల్లాయి స్వామి, మేకల రమేష్, మల్లికార్జున,వై.రామాంజనేయులు, పార్వతీ ప్రసాద్, రూరల్ మండల కార్యదర్శి జి. నరేష్, నాయకులు శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.



# మీ... ఎస్ఆర్ లో గ్రీన్ ఇంకు పెడితే మీ బతుకులు బజారు

## నేను మొనా ర్కను.. నా మాటే వినాలంటున్న మండల విద్యాశాఖ అధికారి ఆందోళన బాటలో ఉపాధ్యా యులు

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల విద్యాశాఖకు నేను మొనాక్కును.. నేను చెప్పిందే శాసనం... ప్రభుత్వ విధానాల కన్నా నా విధానాలే పాటించాలి... మీ (ఉపాధ్యాయులు) ఎస్ ఆర్ (సర్వీస్ రిజిస్టర్)లో గ్రీన్ ఇంక్ పెడితే మీ బ్రతుకులు బజారుపాలవుతాయంటూ ఓ విద్యాశాఖ అధికారి వేధింపులకు దిగడంతో మండల ఉపాధ్యాయులు ప్రత్యక్ష సమరానికి సిద్ధమయ్యారు. మండలంలో అందరి సహాయ, సహకారాలతో విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాల్సిన ఓ మండల స్థాయి విద్యాధికారి తన ఒంటెద్దు పోకడలు, తానే గొప్పవాడిని అని అహంభావంతో తోటి అధికారిని, ఉపాధ్యాయులను చులకనగా చూడడం.. కనీస మర్యాద ఇవ్వక పోవడం, మహిళ ఉపాధ్యాయు లను ఏకవచనంతో సంబోధించడం.. ఉపాధ్యాయులను అనాగరిక పద జాలంతో దూషించడంతోపాటు హేళన చేయడం జరుగుతోంది. ప్రభుత్వం ఈ గవర్నెన్స్ విధానంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఆన్లైన్ ద్వారా పనులు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అందులో భాగంగా విద్యాశా ఖకు సంబంధించి ఒక యాప్ను రూపొందించడం జరిగింది. ప్రతి పాఠశాల ప్రగతి, విధులు, హాజరు, తదితర కార్యక్రమా లను యాప్ ద్వారా నమోదు చేయాల్సి ఉంది. అలాగే సెలవులు అవస రమైన ఉపాధ్యా యులు మండల వాట్సాప్ గ్రూపులో నమోదు చేసి వాటిని అనుమతి పొందే అవకాశం ఉండగా, సెలవు కావాలన్న వారు ముందుగా అనుమతి తీసుకోవా లని, నేరుగా లెటర్ ఇవ్వాలంటూ వేధిస్తూ ప్రభుత్వ నిబంధనలను భేకాతారు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరుగా సెలవు చీటీ తీసుకుని వెళ్లిన సవాలక్ష ప్రశ్నలతో వేధిస్తున్నారని, భార్యకు చెందిన సెలవు చీటీని ఉపాధ్యాయుడైన భర్త తీసుకొని వెళ్ళిన హేళనగా మాట్లాడ్డడం జరిగిందన్నారు.తనకు తెలపకుండా ఆన్లై న్లో సెలవు కోరిన వారికి ఎలా అనుమతిస్తా ఉంటూ తోటి మండల విద్యాధికారిని సైతం దూషించడం జరిగిందని, ఒక ఉపాధ్యాయుడు ఆన్లైన్లో సెలవు కోసం దరఖాస్తు చేసుకోగా సమయం దాటిన అనంతరం సెలవును రిజెక్ట్ చేయడంతో గమనించిన ఉన్న తాధికారులు ఆ అధికారికి నోటీసు ఇవ్వడం జరిగింది. ఓ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు కొద్ది సమయం కనిపించకపోవడంతో విద్యార్థి తల్లిని కార్యాలయానికి పిలిపించి ఒత్తిడి చేసి ఆమెతో పాఠశాల యాజమాన్యంపై ఫిర్యాదు తీసుకొని పాఠశాల యాజమా



న్యాన్ని బెదిరించడం తో వారు ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ అధికారి ఒంటెద్దు పోకడలకు, అనాగరిక భాషకు విసుగు ఆగ్రహం చెందిన మండలంలోని ఉపాధ్యాయులందరూ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసుకొని అతనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయను న్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ అధికారికి తమ నిరసన తెలియ చేయడానికి శుక్ర వారం మండల వ్యాప్తంగా ఉపాధ్యా యులు మండల విద్యాశాఖ వాట్సప్ గ్రూపు నుండి తొలగి పోవడం జరిగింది. 21న ప్రత్యేక సమా వేశం నిర్వహించి ఆ అధికారి తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడానికి తీర్మానం చేయను న్నట్లు తెలియ వచ్చింది. ప్రభుత్వ నూతన విధానంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న అతను మండల విద్యాశాఖ అధికారిగా రావడం జరిగింది. తోటి అధికారి. ఉపాధ్యాయుల పట్ల అహంకారపూరితంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మండలంలోని ఉపాధ్యాయులను కలవర పరచడంతో వారు ఆందోళనకు సిద్ధమయ్యారు.

## నూతన గృహప్ర వేశంలోపాల్గొన్న వైసీపీ ఇన్చార్జ్



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్లుగుండు గ్రామ పంచాయితీ వైస్సార్సీపీ నాయకులు కృష్ణారెడ్డి నూతనగృహ ప్రవేశ కార్యక్రమంలో ఆహ్వానం మేరకు వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్.మాక్బుల్ అహమ్మద్ పాల్గొని వారి ఆదిత్యాన్ని స్వీకరించారు. నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అనారోగ్యంతో బాధ పడుతున్నవైఎస్ఆర్సిపి కార్యకర్త ఫక్రుషాబ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి, మహేంద్ర రెడ్డి, సర్పంచ్ హైటెక్ రమణ, గ్రామ కన్వీనర్ శేఖర్ రెడ్డి, ఖాజా, షఫీ, టోపీ సాబ్, వైస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీ విందులో పాల్గొన్న పూల శ్రీనివాస రెడ్డి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అల్లుగుండు గ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు తన స్వగృహం నందు ఏర్పాటు చేసిన తేనేటి విందులో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కృష్ణారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వివాహానికి హజరైన తరిమెల వంశీ గోకుల్ రెడ్డి



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** శింగనమల మండల పరిధిలోని ఆనందరావుపేట గ్రామానికి చెందిన నడిపి ఆంజనేయులు కుమారుడు మునెంద్ర,దీపిక వివాహానికి వైసిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు తరిమెల వంశీ గోకుల్ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొమ్మన శ్రీరామిరెడ్డి

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** నార్పల మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన వివాహ వేడుకలలో శింగనమల మండల సీనియర్ వైసిపి నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి హాజరై నూతన వధూ,వరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్ రెడ్డి,లోకనాథ్ రెడ్డి, శివపురం తిరుపతయ్య,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సరస్వతి పూజా కార్యక్రమం

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఇంటర్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సరం విద్యార్థినిలకు సోమవారం నుంచి, మార్చి16 నుంచి జరగనున్నపదవతరగతి పబ్లిక్ పరీక్షల్లో బాలికలు అధైర్య పడకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధిస్తారని కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ రిహానా విద్యార్థినులకు సూ చించారు. శుక్ర వారం పాఠశాలలో 10 విద్యార్థినులు సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి విద్యార్థినీలు మంచి దుస్తులు వేసి చక్కగా ముస్తాబయ్యారు. ఇంటర్ మొదటి ,రెండవ సంవత్సరం విద్యార్థినిలకు హాల్ టికెట్లు ప్రిన్సిపాల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోఇంటర్, పది విద్యార్థినులు సరస్వతి దేవి చిత్రపటాన్ని పూలతో చక్కగా అలంకరించి బాలికలు పూజలు చేశారు. చదువుల తల్లి పబ్లిక్ పరీక్షల్లో ఫలితాలు వచ్చేలాఆశీర్వదించాలటు సరస్వతి దేవిని వేడుకున్నారు. అనంతరం పాఠశాలలో ఇంటర్, 10 విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు అదరగొట్టారు. దీంతో ఉపాధ్యాయునీలు తల్లిదండ్రులు, తోటి బాలికలు తిలకించి సంతోషం వ్యక్తం చేశారు.



## గొల్ల శివ చిత్తప్ప కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ

### ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం రూరల్ పరిధిలోని ఇట్లంపల్లి గ్రామానికి చెందిన గొల్ల శివ చితప్ప గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య వారి స్వగ్రామానికి వెళ్లి గొల్ల శివచిత్తప్ప కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ... నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన శివచిత్తప్ప కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, నేను అండగా ఉంటానని వారి కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రూరల్ కన్వీనర్ గోల్ల సూర్యనారాయణ, బ్రహ్మసముద్రం కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, దొడగట్టి నారాయణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పరిధి లోని గోల్ల ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర" బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ " ప్రోగ్రాం ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ వాస్తల్య కోఆర్డినేటర్ శ్రీదేవి, డి సి పి ఒ మంజునాథ్, డి సి పి యూ కమలాక్షి, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఇర్ఫాన్, నిర్మల పాల్గొన్నారు. ఈ మిషన్ వాస్తల్య కోఆర్డినేటర్ శ్రీదేవి మాట్లాడుతూ బాల్యని

# బాల్య వివాహాలు పేరిట, పసి పిల్లలతో ఆటలు లొద్దు, జాగ్రత్త సమాజమా

బంధించే బాల్య వివాహాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గట్టి పోరాటం ప్రారంభమైంది. విద్య, ఆరోగ్యం, భద్రత ఈ మూడు స్తంభాలతో నిలబడి "బాల్య వివాహ ఆంధ్రప్రదేశ్" లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు,మహిళా సంఘాలు, యువజన సంఘాలు కలిసి కదులుతున్నాయి. గ్రామస్థాయి నుంచి నగరం వరకు అవగాహన,ప్రత్యేక సమావేశాలు స్కూల్ కార్యక్రమాలు స్థానంగా సాగుతున్నాయి. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రోహిబిషన్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్2006 ప్రకారం 18 ఏళ్ళ లోపు బాలికలు, 21 ఏళ్ళ లోపు బాలుర వివాహాలు చట్ట విరుద్ధం. ఇటువంటి వివాహాలను నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేసి శిక్షలు విధించేలా అధికార ఘనం కట్టిపెట్టండి వ్యవహరిస్తుంది. చైల్డ్ మ్యారేజ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళా పోలీస్ స్టేషన్, వాలంటీర్ వ్యవస్థ ద్వారా సమాచారం తోనే వివాహాలను అడ్డుకుంటున్నారు. ఆమె తెలియజేశారు. అలాగే ఐ సిడి ఎస్ సూపర్ వైసర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ బాలికల చదువులు ఆగితేనే బాల్య వివాహాలకు సుగమనం అవుతుంది. అందుకే ప్రభుత్వం విద్యార్థుల కోసం, వసతి, పౌష్టికాహారం, స్కాలర్షిప్లు, సైకిల్ పెంచుతుంది. స్కూల్ కమిటీలు, అంగన్వాడీ సిబ్బంది, డ్రాప్ అవుట్లను గుర్తించి తిరిగి చదువులోకి తీసుకురావడంతో దృష్టి సాధిస్తున్నారు. మా కూతురు చదువు నిలబడాలి, అన్న సంకల్పం ప్రతి ఇంట్లో పెరగాలి, ఆచారం ఆర్థిక ఇబ్బందులు వంటి కా రణాలు తో చిన్న వయస్సు లో పెళ్లిళ్లు జరపడం, తల్లి,శిశువు ఆరోగ్యపై తీవ్ర ప్రభావం, వంటి పరిణామాలపై చర్చలు జరుగుతున్నాయి. సచివాలయం సిబ్బంది పోలీస్ విభాగం,ఐసిడిఎస్,, విద్యాశాఖ సంయుక్తంగా కలసి ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమాచారం అందిస్తూ చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. వారి వివాహాల నిర్మూలన కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, అది సమాజం మొత్తం బాధ్యత, ప్రతి గ్రామం ,నగరం బాల్య వివాహ రహిత ప్రాంతాలుగా ప్రకటించే దిశగా కృషి చేయాలి. విద్యతో, అవగాహన తో, చట్ట బద్ధ చర్యలతో ఆంధ్ర ప్రదేశ్ బాల్య వివాహరహిత రాష్ట్రంగా నిలవాలని ప్రజల సాసిస్తున్నారు. ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీదేవి, గోల్ల సర్పంచ్ కవిత బొజ్జన్న,మండల కన్వినర్ వెంకటేష్, ఎం పి టి సి ఓబయ్య, సిబాయి మాజీ సర్పంచ్ రామ్మోహన్, పాత చెరువు డీలర్ తిమ్మరాజు, అంగన్వాడీ సిబ్బంది రాధమ్మ, లక్ష్మి, సువర్ణ పాల్గొన్నారు.

## ఆ శాసనమండలి సభ్యులను వెంటనే సస్పెండ్ చేయాలి... దేగల కృష్ణమూర్తి



**పుట్లూరు,మేజర్ న్యూస్ :** శాసనమండలిలో శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను చెప్పులు వేసుకుని వెంకటేశ్వర స్వామి ఫోటోలను ప్లకార్డులుగా ప్రదర్శిస్తూ వైసీపీ సభ్యులు ర్యాలీగా వచ్చి శాసనమండలిలో అపచారం చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ముసుగులో ఉన్న దొంగ భక్తులు వైసిపి నాయకులని,గత వైసిపి పాలనలో వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదం అపవిత్రం చేసి వాటిని కప్పి పుచ్చుకోవడానికి ఈ విధంగా ప్రవర్తించడం సరికాదని తెలిపారు. శాసన మండలిలో స్వామి వారిని అపవిత్రం చేసిన ఆ శాసనమండలి సభ్యులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన కోరారు.

## నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయండి

### తహసిల్దార్ విజయ కుమారి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** డీలర్లు నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ చేయాలని తహసిల్దార్ విజయ కుమారి డీలర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నిత్యవసర సరుకులు పంపిణీ పై డీలర్లకు సమావేశ కార్యక్రమం సి ఎస్ డి టి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా తహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ చౌక ధాన్యపు డిపోల్లో ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. రేషన్ తో పాటు రాగులు జొన్నలు చక్కెర సరుకులను కూడా పంపిణీ చేయాలని వారికి సూచించారు నిర్ణీత గడువులోగా డీడీలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్లు తదితరులు పాల్గొన్నారు .

## పిసిగిరి గ్రామానికి చెందిన వ్యాపారవేత జయరాం రెడ్డి కూతురు వివాహం పాల్గొన్న :గుడిబండ మండల పాత్రికేయులు



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం పిసి గిరి గ్రామానికి చెందిన వ్యాపారవేత జయరాం రెడ్డి కూతురు వివాహం బెంగళూరు పూర్ణిమ ఫంక్షన్ హాల్ అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది ఈ వివాహ వేడుకలో గుడిబండ మండలం పత్రికా విలేకరులు పాల్గొన్నారు ,ఈ శుభ కార్యక్రమంలో గుడిబండ మండలం పాత్రికేయులు వధూవరులను ఆశీర్వదించి వారికి విషెస్ తెలియజేశారు . జయరాం రెడ్డి మా కూతురు వివాహానికి వచ్చిన పాత్రికేయులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు ,అలాగే వ్యాపారవేత్త జయరామిరెడ్డి కీ పాత్రికేయులు తరఫున ఆయనకు అందరూ ప్రత్యేక కృతజ్ఞత తెలియజేశారు.



## పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రమాణస్వీకారోత్సవంలో బిజెపి నేతలు పిలుపు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** బిజెపి పార్టీ సిద్ధాంతాలు, విధానాలను, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలో బిజెపి యువ మోర్చా (బీజేవైఎం) జిల్లా అధ్యక్షులుగా శివ తేజశ్వర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం యాపిల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు నగరంలో యువత భారీగా నిర్వహించారు. అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. జిల్లా వ్యాప్తంగా నుండి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు ముఖ్య అతిథులు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి , బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆయన మాట్లాడుతూ, యువ శక్తి దేశ నిర్మాణానికి ప్రధాన బలం అని, పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువ మోర్చా కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో, అంకితభావంతో పని చేసి పార్టీ బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. బీజేవైఎం జిల్లా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన శివ తేజశ్వర్ రెడ్డి తన ప్రసంగంలో పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జిల్లా వ్యాప్తంగా యువతను సంఘటితం చేసి పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజాహిత కార్యక్రమాలు మరియు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ బలాన్ని మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్ర రెడ్డి, యువ మోర్చా మాజీ అధ్యక్షులు మిట్ట వంశీ కృష్ణ ,బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు హరి కృష్ణ , అజేష్ యాదవ్ , బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట సూర్యప్రకాష్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శులు సి. అశోక్ రెడ్డి, శ్రీదేవి , బీజేవైఎం స్పోక్స్ పర్సన్ అశోక్ నాయుడు, ,బీజేవైఎం రాష్ట్ర పాలసీ రీసెర్చ్ కన్వీనర్ తేజస్విని , బీజేవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ కో కన్వీనర్ పాల్గొన్నారు.



## నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీలకు ఘన సన్మానం

**మడకశిర, మేజర్ న్యూస్ :** రోళ్ల మండల నూతన ఎంపీపీ, వైస్ ఎంపీపీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం.మండల కేంద్రం లోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపీపీగా పదవి బాధ్యతలు స్వీకరించిన సుమకు అదేవిధంగా వైస్ ఎంపీపీలుగా లింగరాజు, సౌమ్య లను సమన్వయకర్త ఈరలక్కప్ప శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి, జడ్పిటిసి అనంతరాజు, మడకశిర ఎంపీపీ కవితా సత్యనారాయణ, మడకశిర తాలూకా క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు నరసింహ, హరేసముద్రం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, బులసముద్రం ఓబులేష్, పూల నరసింహమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చైర్మన్ ను అభినందించిన ఎమ్మెల్యే బాలయ్య



**లేపాక్షి మేజర్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే కార్యాలయంలో శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణను లేపాక్షి వీరభద్ర ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యేకి వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడం పట్ల చైర్మన్ రమానందన్ ను ఎమ్మెల్యే బాలకృష్ణ అభినందించారు. స్థానికులు, అధికారులు నాయకులతో కలిసి శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నంది విగ్రహాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు....

## న్యాయ సముదాయానికి ఐదు ఎకరాల స్థలం కేటాయించాలి

### ఎమ్మెల్యే కు విన్నవించిన న్యాయవాదులు

హిందూపురం మేజర్ న్యూస్:- హిందూపురంలో నూతన న్యాయ సముదాయ నిర్మాణానికి ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నేరువప్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్నేరువప్ప, రఘునాథరెడ్డి, శివశంకర్, మనోహర్ రెడ్డి, రవిచంద్ర తదితరులు ఎమ్మెల్యేలు కలిసి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయ సమీపంలో నిర్వహిస్తున్న న్యాయ సముదాయంలో ఉన్న భవనాలు పూర్తిగా శిథిలావస్తులు చేరుకున్నాయని, దీని ద్వారా అటు న్యాయమూర్తులు, న్యాయవాదులు ఇటు కక్షిదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తోడు ప్రస్తుతం భవనాలు శిథిలావస్థలో ఉండడంతో పశుసంవర్ధక శాఖ అధీనంలో ఉన్న భవన సముదాయంలో పలు కోర్టులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు హిందూపురంలో అదనపు జిల్లా కోర్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్న పలు భవన సముదాయాలను కూల్చివేసేందుకు ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఉత్తర్వులు వచ్చాయన్నారు. సరైన భవన సముదాయాలు లేని కారణంగా వాహనాలను నిలబెట్టేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నూతన న్యాయభవన సముదాయంతో పాటు న్యాయమూర్తుల నివాసాలకు అవసరమైన ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కృష్ణమూర్తి, వెంకటేష్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష కేజీబీవీ ఉద్యోగుల వేతనాల పెంపు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

### ఎ.పీ. సమగ్ర శిక్ష, కేజీబీవీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫోరం జేఏసీ



**అనంతపురము మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష, కేజీబీవీ పరిధిలో పని చేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల ఎ.పీ. సమగ్ర శిక్ష, కేజీబీవీ ఉద్యోగుల ఫోరం జేఏసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. విద్యాహక్కు చట్టం అమలులో భాగంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అదనపు నిధులను సమర్థవంతంగా వినియోగించి, ఉద్యోగుల కనీస వేతనాలు, ఎం టి ఎస్ అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపులను తక్షణమే పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని ఏపీ సమగ్ర శిక్ష కేజీబీవీ ఉద్యోగుల ఫోరం జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ కె. విజయ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అంశాలలో కొనసాగుతున్న జాప్యం ఉద్యోగులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, సమగ్ర శిక్ష, కేజీబీవీ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరికీ సమాన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా కనీస సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం యొక్క రాజ్యాంగబద్ధమైన బాధ్యత అని హైకోర్టు, సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొన్నాయి. ఇప్పటికే కేంద్ర నిధులతో నడుస్తున్న అనేక రాష్ట్రాలలో పంజాబ్, సిక్కిం, మణిపూర్ మేఘాలయ, హిమాచల్ ప్రదేశ్ ,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఉద్యోగ భద్రత కల్పిస్తున్నాయి . కావున మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇప్పటికే ఇచ్చిన మినిమం టైం స్కేల్ జీవోను అమలు చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రి యువగళం లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జారీ చేసిన జి.ఓ. నెం. 24ను కేజీబీవీ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను గౌరవిస్తూ కేజీబీవీ ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన గుర్తించే చర్యలు చేపట్టాలని, వచ్చే డీఎస్సీలో ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు విజయ్ డిమాండ్ చేశారు.



# స్మశాన వాటికల కోసం జీపు యాత్రను విజయవంతం చేయండి

### ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కురాకుల పల్లి గోపాల్

**కంబదూరు, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు ఇబ్బందిగా మారిన స్మశాన వాటికలు వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ మండల అధ్యక్షులు గోపాల్ అన్నారు. శుక్రవారం కంబదూరు మండల కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు మార్చి ఐదో తేదీన తలపెట్టిన స్మశాన వాటికల జీపు యాత్రను విజయవంతం చేయాలని కరపత్రాలు గోపాల్ విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్మశాన వాటికలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అన్ని నియోజకవర్గాలలో జీపు యాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఒంటరెడ్డి పల్లి నాగరాజు, కార్యదర్శి కంబదూరు బాలు, జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# కలేకుర్తిలో మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని కలే కుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మారేమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. కోటి రూపాయలు పైగా ఆలయ నిర్మాణం చేపట్టి ఆలయాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దారు. నూతన ఆలయం శ్రీ మారెమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా గురువారం శుక్రవారం శనివారం వివిధ హోమాలు పూజలు నిర్వహించి శనివారం శ్రీ మారెమ్మ దేవతను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తాలు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బాల్య వివాహాల వలన ఎన్నో అనర్థాలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** నేడు గ్రామీణ, పట్టణ పురాంతాలు బాల్య వివాహాలు నిర్వహించడం జరుగుతోందని దానిని నివారించి చట్టాలపై ప్రజలలోన విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతో ఉందని, బాల్య వివాహాల వలన బాలికలు ఎన్నో అనర్థాలకు గురియ వుతున్నారని పుట్టపర్తి పానల్ అడ్వకేట్ విజయభారతి పేర్కొన్నారు. శుక్రవారం యనమలపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల్య వివాహాల నివారణ, చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు విజయభారతి, రామిరెడ్డి, క్రిష్టప్ప ,సాయికుమార్ , ఎంఈఓ బొల్లె ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు రఫీ, ప్రసంగించారు. ఈ సందర్భంగా జయభారతి మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లలకే వివాహాలు చేయాలని అలా చేయనీయడల చిన్న వయసులే వివాహాలు చేస్తే వారి శరీర ఎదుగుదల నిలిచిపోయి వివిధ అనారోగ్యాలకు గురి అవుతారని తెలిపారు. అంతేకాక మైనర్ బాలికలకు పెళ్లి చేసుకున్న వారు సైతం వారు గర్భం దాలిస్తే ఫోక్సో చట్టం కింద శిక్షార్హులు అవుతారని ఇటీవల మన పుట్టపర్తి మండలంలోని ఒక కేసు నమోదు అయిందని ఆమె తెలిపారు. గ్రామాలలో బాల్యవివాహాలు జరిగితే వెంటనే 1098 కి ఫోన్ చేయాలని తెలిపారు. తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు బాగా చదువుకొని బాలురు సహాయ సహకారాలు అన్ని విషయాలలో బాలికలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది లక్ష్మన్, ఎనమలపల్లి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి..

రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలంలోని గరిమేకలపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం రామగిరి మండల టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ తో అంగన్వాడి వసతులు గూర్చి చర్చించారు. గర్భిణీలకు పిల్లలకు రోజు పౌష్టికాహారం అందించాలని మెనూ ను తప్పక పాటించండి అని ఈ సందర్భంలో సూచించారు. ఈ కార్యక్రమానికి మండల సింగల్ విండో అధ్యక్షుడు ముత్యాలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒక్కలిగా కుల బాంధవుల సమావేశాన్ని జయప్రదం చేయండి

### నాగవనపల్లి మంజునాథ్



**అమరాపురం మేజర్ న్యూస్ :** మడకశిర నియోజకవర్గ కుంచిటీగ ఒక్కలిగా కులబాంధవులకు ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తూ కుంచిటి ఒక్కలిగ సేవా సమితి కార్యదర్శి, సాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ నాగవనపల్లి మంజునాథ్ మాట్లాడుతూ ఒక్కలిగల కుల బాంధవుల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 21 శనివారం ఉదయం 9 గంటలకు అమరాపురం పట్టణ కేంద్రంలోని సిరా రోడ్డు నందు శ్రీ సాయి విద్యానికేతన్ ప్రాంగణం నుంచి మడకశిర పట్టణంలోని బేగార్లపల్లి నందు కుంచితి ఒక్కలిగా సమావేశ భవనము నందు 10 గంటలకు కుల బాంధవుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ విధంగా విషయం తెలియజేస్తూ నియోజకవర్గంలో కుంచిటీగ ఒక్కలిగ సంఘం కార్యవర్గకాల పరిమితి ముగిసినందున నియోజకవర్గం లో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొనుటకు చర్చించబడును అందుకుగాను మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి కుంచిటీ ఒక్కలిగా కుల బాంధవులందరూ తప్పకుండా హాజరు కావలసిందిగా పేరుపేరునా ప్రార్థించుచున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశ ఏర్పాటు స్థలం బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కుల బాంధవుల కళ్యాణమండపం మడకశిర నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అమరాపురం మండలం కుంచెటి వక్కలిగా సేవా సమితి కార్యదర్శి నాగవనపల్లి మంజునాథ్ కోరారు.

# వాహనాలు తనిఖీ చేసిన రూరల్ పోలీసులు

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడప రోడ్డు ఆర్జాస్ స్టీల్ పరిశ్రమ వద్ద రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. తనిఖీలో భాగంగా వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే నిబంధనలు పాటించని వాహనదారులు కు ఎం.వీ.ఐ చలానా విధించినట్లు సీఐ. శివగంగాధర్ రెడ్డి తెలిపారు.




# ముద్దాయిలు బైండోవర్

**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణ పోలీస్ స్టేషన్ నందు వివిధ కేసులు నమోదై, వారి ప్రవర్తన మార్చుకోకుండా పదే పదే కేసులనందు పాల్గొంటున్న 20 మంది రౌడీ, సస్పెక్ట్ షీటర్లు, మరో 10 మంది పేకాట కేసుల ముద్దాయిలను తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం 20 మందిని వచ్చేసంవత్సర కాలానికి సత్ప్రవర్తనతో ఉండేందుకు రూ. 5 లక్షలు బాండ్ ను తాసిల్దార్ సమక్షంలో తీసుకోవడం జరిగిందన్నారు. ఇదే క్రమంలో గతమూడు రోజుల క్రితం పేకాటాడుతూ పట్టుబడిన మరో 10 మందిని కూడా బైండోవర్ చేయడం జరిగిందని సిఐ తెలిపారు. గతంలో బైండోవర్ చేసిన కూడా నిబంధనలు ఉల్లంఘించి కేసుల్లో ఉన్న ఇద్దరిపై రూ. 5 లక్షల రూపాయలు వసూలు చేశామని, లేనిపక్షంలో వారిపై చట్ట ప్రకారం జైలుకు పంపామని తాసిల్దార్ కు నివేదిక పంపడం జరిగిందన్నారు.

## పురాతన అభయాంజనేయ స్వామి ఆలయానికి
# నూతన ప్రాణ ప్రతిష్ట



హిందూపురం మేజర్ న్యూస్:- మున్సిపల్ పరిధిలోని సూగూరు సడ్లపల్లి గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం పునఃప్రతిష్ట (జీర్ణోద్ధరణ) కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.సుమారు 400 సంవత్సరాల క్రితం వ్యాసరాయుల కాలంలో ఈ దేవాలయం నిర్మితమైందని స్థానికులు చెబుతున్నారు. గ్రామస్తులు అభయాంజనేయ స్వామిని తమ ఇలవేల్పుగా భావించి కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భక్తితో ఆరాధిస్తున్నారు. నిత్య పూజలతో పాటు ప్రతి పండుగ పర్వదినాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే ఈ ప్రాచీన ఆలయం కాలక్రమేణా జీర్ణావస్థకు చేరుకోవడంతో పునర్నిర్మాణానికి గ్రామస్తులు సంకల్పించారు. కులమత భేదాలు లేకుండా గ్రామస్తులు, దాతల సహకారంతో దాదాపు రెండు కోట్ల రూపాయల విరాళాలు సేకరించి పాలరాతి బండలతో అద్భుతంగా ఆలయాన్ని పునర్నిర్మించారు. కొత్త రాతి విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠిస్తున్నారు. 20 నుండి 22 వరకు నిర్వహించే ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు వేదపండితుల



మంత్రోచ్చారణల మధ్య గణపతి పూజ, గోపూజ, పుణ్యాహవచనం, నాంది పూజ, యాగశాల ప్రవేశం, అంకురార్పణ, వాస్తు శాంతి, ధ్వజారోహణ, కలశ స్థాపన, గణపతి హోమం, నవగ్రహ హోమం, అష్టాక్షరి మంత్ర హోమం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా 18 రామ భజన బృందాలచే 36 గంటలపాటు అఖండ రామ భజన నిర్వహించగా భక్తులను ఆధ్యాత్మిక వాతావరణం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎంపీ బీకే పార్ధసారథి, తెలుగుదేశం పార్టీ నాయకుడు గ్రీన్ పార్కు నాగరాజులు ఆలయాన్ని సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: మండల పరిధిలో బొమ్మకపల్లి గ్రామ సమీపంలో వెలసిన రాజరాజేశ్వరి దేవికి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయాన్నే గంగాభిషేకం తైలాభిషేకం క్షీరాభిషేకం పంచామృతాభిషేకం పుష్పాభిషేకం నిర్వహించారు అనంతరం అమ్మవారికి కుంకుమార్చన మహా మంగళారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకుపెద్ద ఎత్తున భక్తాదులలో హాజరై దర్శించుకున్నారు.

## ఘనంగా శ్రీ కుంటుమారెమ్మ దేవి
# విగ్రహా ప్రతిష్టాపన



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామ సమీపంలో రాయదుర్గం-బళ్లారి ప్రధాన రహదారిలో వెలసిన శ్రీ కుంటున్నారమ్మా దేవి నూతన విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం తెల్లవారుజామున అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవ పంచామృతాభిషేకం పుష్పాలంకరణ కుంకుమార్చన నైవేద్య ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం గావించారు ఆలయ అర్చకులు తిప్పే స్వామి ఆధ్వర్యంలో మల్లాపురం పల్లె పల్లి రాయదుర్గం భక్తుల సహకారంతో నూతన ఆలయం ఏర్పాటు విగ్రహ ప్రతిష్టాపన కలశ స్థాపన నిర్వహించినట్లు ఆలయ పూజారి తిప్పేస్వామి తెలిపారు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## వ్యక్తి అరెస్టు.. రిమాండ్ కు తరలింపు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని సంగం థియేటర్ సమీపాన టాటూ షాపు నిర్వహిస్తూ.. మహిళలకు మాయమాటలు చెప్పివారిని ఇబ్బందిపెడుతూ, జల్సాలకోసం నాటు సారా విక్రయిస్తున్న పవన్ కుమార్ ను అరెస్ట్ చేసినట్లు పట్టణ సి నారాయణరెడ్డి తెలిపారు. ఈ మేరకు ముద్దాయి గతంలో రెండు క్రిమినల్ కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు. అతని ప్రవర్తన మార్చుకోకుండా పదేపదే శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని అతనిపై నిఘా ఉంచేందుకు రౌడీషీట్ షీట్ ఓపెన్ చేయుటకు ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. ముద్దాయిపై కేసు నమోదు చేసి కోర్టు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు.

## శ్రీ చైతన్య బ్రాంచ్-3 విద్యార్థికి ప్రపంచ స్థాయిలో మొదటి బహుమతి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** శ్రీ చైతన్య అనంతపురం రెసిడెన్షియల్ బ్రాంచ్, ఏటీపీ--3 లో 7వ తరగతి విద్యార్థి కె. లౌకిత్ కు లివ్ ఇన్ హెల్తీ స్పేస్ కాంపిటీషన్ లో ప్రపంచ మొదటి బహుమతి లభించింది. అమెరికా సంయుక్త రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన పౌర అంతరిక్ష పరిశోధన మరియు అంతరిక్ష అన్వేషణ సంస్థ ద్వారా నిర్వహించబడిన పరిశోధన పోటీలలో ప్రథమ స్థానం సాధించాడు. అంతర్జాతీయ స్థాయి పోటీలో పాల్గొని ప్రపంచ స్థాయిలో 1వ బహుమతి సాధించి విశేష కీర్తి తెచ్చాడు.లౌకిత్ రూపొందించిన ప్రాజెక్ట్ గావాపీర్ స్పేస్ ఫార్మ్ మాడ్యూల్ ఈ ప్రాజెక్ట్‌లో అంతరిక్షంలో ఆరోగ్యకరమైన నివాస వాతావరణం ఏర్పాటుచేసి, అక్కడ గువా (జామ), పియర్ పండ్లను సాగు చేసే విధానాన్ని శాస్త్రీయంగా వివరించాడు. ఈ వినూత్న ఆలోచన జడ్జిలను ఆకట్టుకుని అతనికి ప్రథమ బహుమతిని అందించింది. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి లౌకిత్‌ను అభినందిస్తూ ఆయన ప్రతిభను కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. లౌకిత్ సాధించిన ఈ విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది అని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి. వెంకటేష్, అకాడమిక్ జోనల్ కోఆర్డినేటర్ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ రాధిక, అకాడమిక్ సి బ్యాచ్ ఇన్‌చార్జ్ మహేష్, ఐకాన్ ఇన్‌చార్జ్ అప్పలనాయుడు, సి బ్యాచ్ అసిస్టెంట్ ఇన్‌చార్జ్ గౌతమి, నాసా ఇన్‌చార్జ్ శివలక్ష్మి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగుబోతు యువకుడికి కౌన్సిలింగ్..

రెండో పట్టణ ఎస్సై కరిష్మా!!!" ప్రశంసనీయం!!
కఠినత కాదు.. కౌన్సిలింగ్‌తో మార్పు ఎస్సై కరిష్మా, మానవీయ చర్య!!
తల్లిదండ్రుల కంట నీరు తుడిచిన ఎస్సై కరిష్మా!!
మద్యం మత్తులో మునిగిన యువకుడికి మార్గదర్శనం
పోలీసింగ్ అంటే ఇదే.. ఎస్సై,కరిష్మా చూపిన మానవీయ కోణం!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** మానవీయ పోలీసింగ్‌కు నిదర్శనం రెండో పట్టణ ఎస్సై కరిష్మా అనంతపురం నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మానవీయ పోలీసింగ్‌కు నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. మద్యం అలవాటుకు బానిసై, ప్రతిరోజూ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఓ యువకుడిని రెండో పట్టణ ఎస్సై కరిష్మా, పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ యువకుడు మద్యం మత్తులో మొబైల్ ఫోన్లు అమ్మేసి, బెట్టింగులకు అలవాటు పడి, రోజూ ఇంట్లో గొడవలు చేస్తూ తల్లిదండ్రులకు మానసిక వేదన కలిగిస్తున్నాడని వారు పోలీసులకు విన్నవించారు. కుమారుడి ప్రవర్తనతో జీవితం నరకప్రాయంగా మారిందంటూ తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎస్సై కరిష్మా, ఆ యువకుడిని స్టేషన్‌కు పిలిపించి, కఠినతకు పోకుండా మంచి మాటలతో అవగాహన కల్పించారు. మద్యం వల్ల భవిష్యత్తు ఎలా నాశనమవుతుందో, తల్లిదండ్రుల త్యాగాలు ఏమిటో వివరించి, సత్ప్రవర్తనతో జీవించాలని హితవు పలికారు. మద్యం మత్తు దిగే వరకు స్టేషన్ ముందు ఉంచి, నీళ్లు చల్లి, పూర్తిగా సాధారణ స్థితికి వచ్చిన తరువాతే ఇంటికి పంపించారు. ఇకపై తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా, మద్యానికి దూరంగా ఉండాలని, చెడు అలవాట్లు వదిలి మంచి మార్గంలో నడవాలని హెచ్చరిస్తూ, చివరి అవకాశం ఇస్తున్నామని స్పష్టం చేశారు. యువకుడు కూడా తన తప్పును గుర్తించి మారతానని హామీ ఇచ్చినట్టు సమాచారం. ఒంకేసులు నమోదు చేయడమే కాకుండా, సమాజంలో మార్పు తీసుకురావడమే అసలైన పోలీసింగ్ అన్న విషయాన్ని ఎస్సై కరిష్మా, మరోసారి నిరూపించారు. తల్లిదండ్రుల కళ్లలో ఆనందం నింపిన ఈ చర్యకు స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు ఎస్సై కరిష్మా మేడంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




## చట్టాలపై మహిళల్లో
# చైతన్యం రావాలి

హిందూపురం మేజర్ న్యూస్:- చట్టాలపై మహిళల్లో పూర్తిస్థాయిలో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని న్యాయవాదులు పేర్కొన్నారు. శుక్రవారం సామాజిక దినోత్సవం పురస్కరించుకొని పట్టణ సమీపంలోని ప్రాణం ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రోప్రైటర్ నిఖిత సహకారంతో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థలో ఉన్న చట్టాలను అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఫిబ్రవరి 20 వ తేదీ ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మహిళలలో మార్పు తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. చిన్నాచితక పనికి వెళ్లే ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. పౌర హక్కులు న్యాయ వ్యవస్థలోని చట్టాలు మహిళా సాధికారికత హక్కులు గురించి తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. 18 సంవత్సరాల లోపు ఉన్న ఆడపిల్లలకు వివాహాలు చేయడం చట్టారీత్యా నేరమని తెలిపారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సంతోషకుమారి, జగదీష్, పవిత్ర , ఆశరాణి, లోక్ అదాలత్ పి.ఎల్.వి మార్గదర్శి మాళప్ప, ఫ్యాక్టరీ సూపర్ వైజర్ శైలజ, లోక్ అదాలత్ సిబ్బంది రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయి అదృశ్యం..
# పోలీసులకు ఫిర్యాదు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వంకరకుంట గ్రామానికి చెందిన బేబీ కనబడుటలేదని వరుసకు మామ గంగాద్రి శుక్రవారం పోలీసు కు ఫిర్యాదు చేశారు. వారి వివరాల మేరకు... మండలంలోని వంకరకుంట గ్రామానికి చెందిన గంగాధర అక్క వలిమిచెర్లోపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ఇచ్చి వివాహం చేశామని, వారికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. అక్క,భర్త ఇరువురు కొన్నిరోజుల క్రితం మృతి చెందారని అప్పటి నుంచి ఇప్పటివరకు వారి ఆలనా, పాలన వంకరకుంటలోనే తన వద్దనే ఉండి వారి యోగక్షేమాలనుచూసుకుంటున్నట్లు ఆయన ఫిర్యాదుల పేర్కొన్నారు. బేబీకి మతిస్థిమితమని, ఎవరైనా గుర్తు పట్టి మీ అమ్మాయి పలానా చోట ఉందని ఫోన్ ద్వారా తెలియజేస్తారని, అప్పుడు వెళ్లి బేబీని తిరిగి ఇంటికి తీసుకు వస్తున్నట్లు ఫిర్యా దులు తెలిపారు. గత ఐదు రోజులుగా కనబడడం లేదని బేబీ ఆచూకీ తెలిస్తే న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు తెలిపారు. బేబీ ఆచూకీ 72070 41684,7032960855 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.



## అదనపు ఎస్పి ఆర్ల శ్రీనివాసులు

# జన్మదిన వేడుకలు..

**శుభాకాంక్షలు తెలిపిన ఎన్నారై కళాశాల చైర్మన్ విశ్వనాథరెడ్డి, యాజమాన్య బృందం**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు స్వగృహంలో ఎన్నారై విద్యాసంస్థల చైర్మన్ విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో యాజమాన్యం ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీనివాసులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ... నిక్కచ్చి అధికారిగా ఆర్ల శ్రీనివాసులు అనంత జిల్లా ప్రజలకు అందించిన అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకొని ఉన్నత పదవులను అధిరోహించాలని విశ్వనాథ్ రెడ్డి అభిలాషించారు.






- అభివృద్ధి సాధనకై తండ్రి తనయులు కసరత్తు....
- రూ. 44.50 కోట్లు వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..

## తాడిపత్రి పట్టణాభివృద్ధిపై

# ఎమ్మెల్యే, చైర్మన్ ప్రత్యేక దృష్టి..!

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. మున్సిపల్ ఆదాయం రెట్టింపు కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణంలో ఆంజనేయ మాన్యం వద్ద రూ. 4.50 కోట్ల వ్యయంతో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అలాగే ఆర్జాస్ స్టీల్ ప్లాంట్ ఎదురుగా ఉన్న కంపోస్ట్ యార్డ్ సమీపంలో మురుగునీరు శుద్ధి చేసే ప్లాంట్ కు భూమి పూజ చేశారు. అలాగే జేసీ పార్కు ఎదురుగా రూ. 40 కోట్ల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం జేసి పార్క్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..మన తాడిపత్రిలో మూడు పూటలా కడుపు నింపుకొనే శక్తి ఉన్న ఊరు,తాడిపత్రిలో జన్మించిన ప్రజలు పుణ్యాత్ములని అన్నారు. కృష్ణదేవరాయల కాలం లో తాడిపత్రి లోని వాస్తు కనిపెట్టడం జరిగిందన్నారు. అలాగే భూమి లో శక్తి ఉన్నందున పురాతన క్షేత్రాల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అలాగే నాపరాతి బండాలు కర్నూలు జిల్లా నుండి తాడిపత్రికి రావడం, ఇక్కడ పరిశ్రమల్లో తయారవడం జరుగుతుందన్నారు. స్థల ప్రభావంతోనే ఇవన్నీ జరుగుతున్నాయన్నారు. తాడిపత్రి నా ఇల్లు పెంచి, పోషించిందన్నారు. కనుక నా డ్రీమ్ తాడిపత్రి అభివృద్ధి చేయడమే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే ఏంటో ఒక్క సంవత్సరంలోపు సాధించి చూపిస్తానని ప్రజలకు మాటిచ్చారు. తాడిపత్రి పట్టణాన్ని డ్రీం సిటీ అనే పేరు లక్ష్యసాధన కోసం ముందుకెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, ఆర్జాస్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పాల్గొన్నారు.

